నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 21 ఏప్రిల్ 2023

చెవిలో పూలు పెట్టుకొని వీవోఏల నిరసన

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్

సమస్యలు పరిష్కరించుకోవాలని కోరుతూ ఐకేపీ వీవోఏలు చేపట్టిన సమ్మె గురువారం మనోహరాబాద్ మండల కేంద్రంలో కొనసాగింది. నిరసన దీక్ష కార్యక్రమంలో వీఏవోలు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఐఓల సంఘం అధ్యక్షురాలు మంజుల మాట్లాడుతూ ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీవోఏలకు రూ.10 లక్షల సాధారణ బీమాతో పాటు ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించాలని, ఐడీ కార్డులు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు.



కార్యక్రమంలో సంఘం కార్యదర్శి అనురాధ కోశాధికారి దీప ఉపాధ్యక్షురాలు సహాయ కార్యదర్శి నవనీత తో పాటు కల్పన అనసూయ అమృత లక్ష్మి హేమలత సునంద వాణి సంధ్య కవిత తదితరులు పాల్గొన్నారు.

అబ్బురపరుస్తున్న ఎలక్ట్రానిక్ సైకిల్

- తయారీకి రూ.16 వేల ఖర్చు
- ఎలక్ట్రానిక్ సైకిల్ పని తీరు వివరిస్తున్న చంద్రం

నవతెలంగాణ దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన పప్పా చంద్రం గురువారం వినూత్న తీరులో నూతనంగా ఎలక్ట్రానిక్ సైకిల్ తయారు చేశారు. ఎలక్ట్రానిక్ బైక్ మాదిరిగానే ఈ సైకిల్ తయారీ,పని తీరు అందరిని అబ్బురపరిస్తుంది. ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ తానొక చిన్నగా వ్యాపారం చేసుకొని జీవనం గడుపుతున్నానని ,ఈ ఎలక్ట్రానిక్ సైకిల్ తయారీకి సుమారు 16 వేల వరకు ఖర్చు అయ్యిందని తెలిపారు.



దాతలు సహకరిస్తే మరిన్ని ఎలక్ట్రానిక్ సైకిల్ తయారీ చేస్తానంటున్నాడు. మరోవైపు ఇతని టాలెంట్ ని గుర్తించి, ఆర్థికంగా సహకరిస్తే మరిన్ని సైకిళ్ళు తయారు చేసే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.

కనుమరుగవనున్న పీజీ కళాశాల

- జోగిపేట ఓయూ పీజీ కాలేజీ ఎత్తివేతకు సన్నద్ధం
- ఫ్యాకల్టీల సమస్యతో దీనస్థితి
- 7 ఏళ్లు గడిచినా ముందుకుసాగని భవనం పనులు
- రూ.26 కోట్లు మంజూరైనా... నిధుల విడుదలలో నిర్లక్ష్యం



నవతెలంగాణ జోగిపేట

అందోల్ నియోజకవర్గాన్ని విద్యా హబ్ చేసేందుకు ప్రభుత్వం 2014 సంవత్సరంలో పీజీ సెంటర్ మంజూరు చేసింది. ఇక్కడి విద్యార్థులతో పాటు సుదూర ప్రాంతాల విద్యార్థులను కూడా ఇక్కడకు రప్పించి జోగిపేటకు గుర్తింపు వచ్చేలా ప్రభుత్వం అడుగులు వేసింది. కాలక్రమేనా మంజూరుతోనే అభివృద్ధిని ముందుకు తీసుకు వెళ్లలేక పోయారు. ప్రస్తుతం పీజీ కళాశాల దీనావస్థకు చేరుకునే పరిస్థితి దాపురించింది. తొందరలోనే పీజీ సెంటర్ ఎత్తివేతకు ఉన్నతాధికారులు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రారంభంలో ఐదు కోర్సులను మంజూరు చేసింది. లైబ్రరీ సైన్స్, ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎంఎస్సీ మ్యాథ్స్, ఎమ్మే ఇంగ్లీష్, ఎంబీఏ కోర్సులు ఉండేవి. ప్రతి కోర్సులో 30 మంది చొప్పున దాదాపు 150 మంది విద్యార్థులు ఉన్నారు. కళాశాల కార్యకలాపాలకు డిగ్రీ కళాశాల ఆవరణలో కొన్ని గదులను కేటాయించారు. సొంత భవనం నిర్మితమయ్యే వరకు అక్కడే క్లాసులు నిర్వహించేలా చర్యలు చేపట్టారు. కార్యకలాపాల లో భాగంగా టీచింగ్ స్టాఫ్ 30 మంది, నాన్ టీచింగ్ స్టాఫ్ 32 మంది, హాస్టల్ మెయింటెనెన్స్ స్టాఫ్ 32 మంది ఉండాలి.

కోర్సుల ఎత్తివేత

జోగిపేట పీజీ కళాశాలలో సౌకర్యాల లేవని విద్యార్థులు ఆసక్తి చూపెట్టకపోవడంతో కోర్సులను ఒక్కొక్కటిగా ఎత్తేసే చర్యలు తీసుకుంటున్నారు. టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను కూడా ప్రభుత్వం సరిపోను ఇవ్వకపోవడంతో పార్ట్ టైం ఉద్యోగులతో నడిపించాల్సి వచ్చింది. ఎంబీఏ కోర్సులో 25 మంది విద్యార్థులు ఉన్నప్పటికి కూడా ఆ డిపార్ట్మెంట్ ని తొలగించారు. మాథ్స్, ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ కూడా తొలగించారు. మొత్తం మూడు కోర్సులు తొలగించారు.

ప్రస్తుతం రెండే రెండు కోర్సులు

సదుపాయాలు లేక... మెయింటెనెన్స్ లేక మూడు కోర్సులు మాథ్స్ ఇంగ్లీష్ ఎంబీఏలను తొలగించారు. ప్రస్తుతం రెండు కోర్సులు నడుస్తున్నాయి. అవి లైబ్రరీ సైన్స్, ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ. రెండు కోర్సులు కలిపి సుమారుగా 80 మంది విద్యార్థులు ఉన్నారు. పదిమందితో కళాశాల నిర్వహణ కొనసాగిస్తున్నారు.

ఫ్యాకల్టీలు, సౌకర్యాలు నిల్

జోగిపేట పీజీ కళాశాలలో ప్రభుత్వం కొత్తలో ఏర్పాటుచేసిన కోర్సులకు సరిపోను ఫ్యాకల్టీలు మంజూరు చేయకపోవడంతో విద్యాబోధన కొనసాగలేదు అని చెప్పవచ్చు. ఫ్యాకల్టీలు లేక విద్యార్థులు ఇక్కడికి రావడానికి సంకోచిస్తున్నారు. అంతేకాకుండా సొంత భవనం లేకపోవడంతో విద్యార్థినిలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. క్లాస్ రూమ్ లో కూడా సరిపోను లేవు.

ముందుకు సాగని భవనం పనులు

పీజీ కళాశాల నిర్మాణం కోసం అందోల్ గట్టుపై 4.5 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. నిర్మాణం కోసం రూ.26 కోట్లను అప్పట్లో మంజూరు చేసింది. ఇందులో సుమారుగా రూ.2 కోట్లు విడుదల చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. అప్పటినుంచి ఇప్పటివరకు అధికారులు కానీ, పాలకులుగానీ భవన నిర్మాణంపై దృష్టి పెట్టలేకపోయారు. దీంతో విద్యార్థులకు శాపంగా మారింది. పూర్తిగా పీజీ సెంటర్ పైన నిర్లక్ష్య వైఖరి ఉండడంతో తొందర్లోనే పీజీ సెంటర్ ను తీసివేసే ఆలోచనలో ఉన్నత స్థాయి అధికారులు ఆలోచన చేసే పరిస్థితి దాపురించే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు పీజీ సెంటర్ ను కాపాడేందుకు ముందుకు రావాలని విద్యార్థులు కోరుచున్నారు.

పీజీ కళాశాలలు అభివృద్ధి చేయాలి



ఉస్మానియా యూనివర్సిటీకి సబ్ సెంటర్. ఇక్కడ మంచి వాతావరణం ఉన్నది. ఇక్కడికి అన్ని జిల్లాల విద్యార్థులు వస్తారు. పీజీ సెంటర్ ని ఇంకా డెవలప్ చేస్తే చాలా బాగుంటది. మేము కూడా గతంలో ఇప్పుడు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌ను కలిసి పీజీ సెంటర్ అభివృద్ధి కోసం కృషి చేయాలని పలుమార్లు వినతిపత్రాన్ని ఇచ్చాం. సానుకూలంగా స్పందించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సరైన వసతులు, సరైన సదుపాయాలు కల్పి కల్పిస్తే పీజీ సెంటర్‌కు పూర్వ వైభవం తప్పకుండా వస్తుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నారు.

- కురువ పల్లయ్య, లైబ్రరీ సైన్స్ పూర్వ విద్యార్థి

ఫ్యాకల్టీలు, సౌకర్యాలు నిల్



జోగిపేట పీజీ కళాశాలలో సరైన ఫ్యాకల్టీలు, సౌకర్యాలు లేవు. దీంతో ఇక్కడ విద్యను అభ్యసించడానికి చాలా ఇబ్బం దులు పడాల్సి వస్తుంది. దూర ప్రాంతం నుంచి చదువుకోవడానికి వస్తే సమస్యలతో సతమతమవుతున్నాం. కళాశాల మెరుగు కోసం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

- పుట్టి మురారి, కెమిస్ట్రీ విద్యార్థి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

జోగుపేట పీజీ కళాశాలకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం. కళాశాలను అభివృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత మంత్రికి, స్థానిక ఎమ్మెల్యేలకు, ఉన్నతాధికారులకు పలుమార్లు దృష్టికి తీసుకెళ్లాం. ప్రస్తుతం రెండు కోర్సులను నడిపిస్తున్నాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకుంటున్నాం.

- ప్రవీణ్ కుమార్, పీజీ కళాశాల కోఆర్డినేటర్

పబ్లిక్ స్కూల్ 1వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్‌లలో ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి అర్హత గల పేద గిరిజన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ గురువారం తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి అభ్యర్థి వయస్సు 01-01-2017 నుండి 31-12-2017 మధ్య జన్మించి ఉండాలన్నారు. తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ.1.50 లక్షల నుంచి రూ.రెండు లక్షలకు మించరాదని తెలిపారు. తెల్ల కాగితంపై పూర్తి వివరాలు నింపి, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో తహసిల్దార్ నుండి ధ్రువీకరించిన కుల, ఆదాయ, నివాస జనన ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను ధరఖాస్తుకు జతపర్చి ఈనెల 29 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు ఫారాలు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. మే 3న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో డ్రా నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేయనునట్లు తెలిపారు.జిల్లాలో అర్హులైన గిరిజన విద్యార్థినీ విద్యార్థులు తమ సర్టిఫికెట్లతో ఈనెల 29 లోపు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

నిధుల విడుదల చేయకుంటే రాజీనామాకు సిద్ధం

సర్పంచులు ఎంపీటీసీలు ఏకగ్రీవ నిర్ణయం

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

గ్రామాలలో అభివృద్ధి చేసే సర్పంచ్‌లందరం అప్పుల పాలైనమని, నిధులను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో ముకుమ్మడి రాజీనామాలకు సిద్ధంగా ఉన్నామని సర్పంచ్, ఎంపిటిసిలు గురువారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయం ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ప్రజలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నమన్నారు. డబుల్ బెడ్ రూమ్, రేషన్ కార్డులు, దళిత బంధు, పెన్షన్ లు అందడం లేదన్నారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ అమలు, నిధులను విడుదల చేయాలని లేనిపక్షంలో రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సర్పంచులు తోడేటి రమేష్, బత్తల మల్లయ్య, గంగ మదన్ మోహన్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మేక తలకాయలలోడ్ లారీ బోల్తా



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మేక తలకాయలు, కాళ్లు, బోటీ లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తాకొట్టిన సంఘటన తూప్రాన్ మండలం నాగులపల్లి శివారులో గురువారం జరిగింది. హైదరాబాద్‌లో మేక తలకాయలు, కాళ్లు, బోటీకి బలే గిరాకి ఉండడంతో ఇతర రాష్ట్రాల నుంచి వాటిని తరలిస్తున్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర లక్నో నుంచి హైదరాబాద్‌కు మేక తలకాయలు, కాళ్లు, బోటీ లోడ్‌తో బయలు దేరింది. తూప్రాన్ మండలం నాగులపల్లి శివారులోకి రాగానే లారీ కమాన్‌పట్టి విరిగిపోయింది. దీంతో లారీ బోల్తాపడింది. మేక తలకాయల లారీ బోల్తాపడిందని తెలియగానే జనాలు ఒక్కసారిగా ఎగబడ్డారు. అటుగా వెళ్తున్న వాహనాల డ్రైవర్లు సైతం ఎగబడ్డారు. జనాలు సంచులు తీసుకొచ్చి ఎంత బరువు మోస్తారో అంత మాంసాన్ని ఎత్తుకెళ్లారు. లారీ బోల్తాపై తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి



నవతెలంగాణ రామచంద్రాపురం

నూతనంగా ఏర్పడిన తెల్లాపూర్ మున్సిపాలిటీ, భారతీనగర్ డివిజన్‌లో మంచినీటి సరఫరా, బిల్లుల విషయంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై ఎండి దానకిషోర్‌కు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాదులోని జలమండలి ఎండి కార్యాలయంలో తెల్లాపూర్ మున్సిపాలిటీ, భారతీ నగర్ డివిజన్ల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ జలమండలి ఎండీ దానకిషోర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను జలమండలి ఎండి దృష్టికి తీసుకుని వచ్చారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఐజీ కాలనీలో ప్రస్తుతం గల బల్క్ కనెక్షన్ నుండి వ్యక్తిగత కనెక్షన్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. బిహెచ్ఇఎల్ మ్యాక్ సొసైటీ పరిధిలో పెండింగ్లో ఉన్న మంచినీటి బిల్లులకు వన్ టైం సెటిల్మెంట్ పరిష్కారం చూపాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో జలమండలి, వెలిమల, ఈదుల నాగులపల్లి, కొల్లూరు ప్రాంతాలలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతోందని తెలిపారు. రెండు శాఖల మధ్య మంచినీటి బిల్లుల వసూల్లో చాలా వ్యత్యాసం ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఎండి దృష్టికి తీసుకొని వచ్చారు. మొత్తం మున్సిపాలిటీకి జలమండల ద్వారా నీటిని అందించాలని, ప్రతి కనెక్షన్ కు మీటర్ బిగించాలని విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు మున్సిపల్ తరపున మంచినీటి సరఫరా బిల్లులు చెల్లిస్తామని మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి తెలిపారు.సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తామని ఎండి దాని కిషోర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, సోమిరెడ్డి, తెల్లాపూర్ మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



పేదల భూమిని లాక్కోవాలని చూస్తే భూ పోరాటం

- ఇండ్ల నిర్మాణం చేపట్టే వరకు ఆందోళనలు
- పేదల ఇండ్ల భూమికి హద్దులు ఏర్పాటు చేయాలి
- భూ పోరాట కేంద్రానికి భగత్ సింగ్ నగరంగా నామకరణం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవ తెలంగాణ-కొమురవెల్లి

నిరుపేదలకు కేటాయించిన ఇండ్ల భూమిని ఎవరైనా లాక్కోవాలని చూస్తే భూ పోరాటం తప్పదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. గురువారస్త్ర అయినాపూర్ శివారులోని సర్వేనెంబర్ 213ఏలో పేదలు వేసిన గుడిసెలను సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి సందర్శించారు. అనంతరం అయినాపూర్ మాజీ సర్పంచ్ వేములవాడ ప్రమీల అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడారు. అయినాపూర్ రసూలబాద్ గ్రామాల పేదలు సుమారు 86 మందికి గత ప్రభుత్వాలు పట్టా సర్టిఫికెట్ ఇచ్చి భూమి చూపెట్టినప్పటికీ హద్దులు ఏర్పాటు చేయకపోవడంతో దీన్ని ఆసరాగా చేసుకొని పట్టాదారుడు ధరణిలో దొంగ పట్టా పాస్‌బుక్ పొంది పేదలను ఇబ్బందులు గురి చేస్తున్నాడన్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి గతంలో పట్టాలు ఇచ్చిన వారికి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భూ పోరాట కేంద్రానికి భగత్ సింగ్ నగరంగా నామకరణం చేశారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితోనే నిరుపేదలకు ఇండ్లు సాధించి తీరుతామన్నారు. ఇండ్ల నిర్మానాలు చేపట్టే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికైనా పట్టాదారుడు పేదల భూమి వారికే ఇవ్వాలని, లేనిపక్షంలో మరో భూ పోరాటానికి తెరలేపుతామని హెచ్చరించారు. నిరుపేదలకు ఎక్కడ అన్యాయం జరిగినా సిపిఎం ముందుంటుందన్నారు. ఎవరైనా పేదల భూములను లాక్కోవాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండ కింద అరుణ్ కుమార్, సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి, మండల నాయకులు విజయ, వుల్లంపల్లి నరసవ్వ, టి పద్మ, రేణుక, బాలమణి, మహేశ్వరి, బాల్ నర్సవ్వ, గోర్ని సాయిబాబు, సుమలత, సాయిలు తదితరులు పాల్గొన్నారు



గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య
- ఐఓసీ వద్ద కార్మికుల ధర్నా

నవ తెలంగాణ- గజ్వేల్


పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం గ్రామపంచాయతీ కార్మికులకు రూ.26 వేలు ఇవ్వాలని, బకాయి పడ్డ ఐదు నెలల జీతాలు ఇవ్వాలని సీటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని పాల కేంద్రం నుండి సంగాపూర్ కమాన్ మీదుగా ఐఓసీ వద్దకు ర్యాలీగా నిర్వహించి గేటు మందు బైఠాయించారు. అనంతరం ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే గ్రామపంచాయతీ కార్మికులు ఏ విధంగా బతుకుతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు గత ఐదు సంవత్సరాలుగా జీతాలు పెంచకుండా గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తుందని రూ.8500లతో కుటుంబం ఎలా గడుస్తుందన్నారు. పెరుగుతున్న నిత్యవసర సరుకులు ధరలు గ్యాస్ వైద్యం విద్య ఖర్చులు గ్రామపంచాయతీ కార్మికులకు గుదిబండ లాగా మారుతున్నాయని వచ్చే అరకొర వేతనాలు రాక కుటుంబాలు పస్తులతో బతకాల్సి వస్తుందని అన్నారు గ్రామపంచాయతీలో పని చేసే కార్మికులు నూటికి 99 శాతం దళితులు నిరుపేదలుగా ఉన్నారని గ్రామపంచాయతీ నుండి వచ్చే వేతనాల మీద ఆధారపడి ఉన్నారని ప్రస్తు తం వస్తున్న జీతాలు చూసి గ్రామంలో కనీ సం అప్పులు కూడా పుట్టని పరిస్థితి నెలకొం దని అన్నారు. ప్రతి నెల ఇవ్వవలసిన సబ్బులు నూనెలు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వడం లేదని బీమా సౌకర్యం కట్టలేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసు కొని గ్రామపంచాయతీ బకాయి పడ్డ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అసెంబ్లీ సాక్షిగా హామీ కూడా అమలు నోచుకోవడం లేదని 30% పిఆర్సి వేతనాలు కూడా పెంచలేదని గ్రామాలను శుభ్రం చేస్తూ జీవితాలను కొవ్వొత్తిలా కరిగిస్తూ రోగాల బారిన పడిన తెలంగాణ ప్రభుత్వానికి అవార్డులకు ప్రధాన కారణమైన కార్మికుల పట్ల ప్రభుత్వం మాత్రం సవతి తల్లి ప్రేమతో వ్యవహరిస్తుందని అన్నారు. వేతనాలు పెంచకుంటే సమ్మెకు సిద్ధమవుతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు యాదగిరి బాబురావు ఎల్లం కనకవ్వ రేణుక బాలమణి నగేష్ నాగరాజ్ జహంగీర్ లక్ష్మి గణేష్ చెన్నయ్య అనిల్ శ్రీనివాస్ పోశయ్య అర్జున్ పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- డీఆర్ఓ లక్ష్మీకిరణ్

నవ తెలంగాణ కొండపాక

ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీకిరణ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించడంపై గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఈ నెల 25 వ తేదీ నుంచి మే 4వ తేదీ వరకు జరగనున్న ఓపెన్ పదో తరగతి పరీక్షలు, ఏప్రిల్ 25 నుంచి మే 3వ తేదీ వరకు ఓపెన్ ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు విధులను కేటాయించామని, ఎడ్యుకేషన్, రెవెన్యూ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, ఆర్టీసీ, ట్రాన్స్పోర్ట్, పోస్టల్ మరియు ఎలక్ట్రిసిటీ శాఖల అధికారులు విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఓపెన్ పదో తరగతిలో 5 పరీక్ష కేంద్రాల ద్వారా మొత్తం 743 మంది విద్యార్థులు, ఓపెన్ ఇంటర్మీడియట్‌లో 6 పరీక్ష కేంద్రాల ద్వారా 1122 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని అన్నారు. పరీక్షలను స్మూత్ గా కండక్ట్ చేయడానికి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్లను నియమించామని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలని, తాగునీరు,



మరుగుదొడ్లు, అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని పరీక్ష కేంద్రాలలో సమకూర్చాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీనివాస్, విద్యుత్తు శాఖ అధికారి మహేష్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

నవ తెలంగాణ - సిద్దిపేట

క్రైస్తవ పాస్టర్ల సమస్యల కోసం, ఐక్యత కోసం అన్ని విధాలా కృషి చేస్తానని గార్డ్ విజన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు నేలమల్లి సికిందర్ అన్నారు, పట్టణం లోని టెలికం నగర్ లో బేతేస్త చర్చ్ లో జరిగిన కార్యక్రమం ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు క్రైస్తవ సమాజం ను కూడా ఆప్యాయత తో అదుకుంటు, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రని అన్నారు. అయన కృషి వలన ప్రతి నెలలో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి లబ్ధి దారులకు సహాయం అందుతుందన్నారు. కమిటీ అధ్యక్షుడు సాగర్ మాట్లాడుతూ పాస్టర్లు సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పాస్టర్ లందరికీ నిత్య అవసర సరకులు కమిటీ పక్షాన పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి పాల్, కోశాధికారి నాగరాజు,



పాస్టర్లు జోషి, కరుణాకర్, ప్రేమచంద్, ఆనంద్, రంగరాజు పాల్గొన్నారు.



జోగిపేటలో సత్యసాయిబాబా సేవాసమితి ఆధ్వర్యం లో గురువారం మజ్జిగ పంపిణీ చేశారు. -నవతెలంగాణ-జోగిపేట

17వ వార్డులో 200 మందికి డెంటల్ పరీక్షలు

నవతెలంగాణ జోగిపేట



జోగిపేట మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, ఎమ్మెన్నార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ముదిరాజ్ సంఘం భవనంలో ఉచిత డెంటల్ క్యాంపు నిర్వహించారు. ఇందులో డాక్టర్లు ప్రవీణ్, శ్రియ, సుమన్, శ్రీ హర్ష, సత్యనారాయణ, ఆదిత్య మోహన్ నేతృత్వంలో దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచిత క్యాంపుకు వార్డు పరిధిలోని ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సుమారుగా 200 మందికి దంత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్సలు చేశారు. అనంతరం ఎమ్మెన్నార్ ఆసుపత్రి వైద్యుల బృందం వార్డు కౌన్సిలర్ చిట్టిబాబును శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాను అన్నారు. వార్డు ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చేయాలన్నదే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాములు, శ్రీనివాస్, యాదగిరి, బిట్టు, చోటు పాల్గొన్నారు.

'ఎమ్మార్పీలకు ఉద్యమాలు కొత్తకాదు'



నవతెలంగాణ జగదేవపూర్

ఎమ్మార్పీఎస్‌కు ఉద్యమాలు కొత్తేమి కాదని, జగదేవపూర్ మండల వ్యాప్తంగా మాదిగలు ఐకమత్యంతో ఉండి ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మచ్చ బాబు అన్నారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ సారథ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న ఉద్యమం ఉధృతం చేయడానికి సమయం ఆసన్నమైందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఏక తాటిపైకి వచ్చి ఏబీసిడి వర్గీకరణ కోసం పోరాడాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో మాత్రమే ఈ విషయాలు లేవనెత్తుతున్నాయని పలుమార్లు ఎస్సీలకు మాట ఇచ్చిన నాయకులు అధికారంలోకి వచ్చాక స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్లు దండుకొని సీట్లలో కూర్చున్న తర్వాత ఎస్సీలను మర్చిపోతున్నారని అన్నారు . ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఏబిసిడి వర్గీకరణ చేయాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేయడానికి వెనుకాడేది లేదని అన్నారు.

ప్రశ్నించేవారిపై అక్రమ కేసులు సరికాదు

నవ తెలంగాణ - సిద్దిపేట



ప్రజల సమస్యలు వెలికితీస్తే అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదని అఖిల భారత జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు విజయ్ గణేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ వార్త ఛానల్ చైర్మన్ అయిన రమేష్ పోతరాజు ను కొందరు ప్రజాప్రతినిధులు జర్నలిస్టు వృత్తికి భంగం కలిగించి , అతని పై కేసులు నమోదు చేయడం సరైనది కాదన్నారు. జర్నలిస్ట్ తన వృత్తిని సక్రమంగా నిర్వహిస్తే కేసులాని ప్రశ్నించారు. నిజానిజాలను బయటపెడితే నిందారోపణలు మోపడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏ బి జే ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ రాజలింగం, ఈసి మెంబర్ మనోహర్, ఉపాధ్యక్షుడు జనగామ సతీష్, కోశాధికారి వేముల కుమార్, సహాయక కార్యదర్శి ప్రభాకర్, డెవలప్మెంట్ మెంబర్ నరిశెట్టి మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు

నవతెలంగాణ-చేర్యాల



బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాధ్యులు అనిత హెచ్చరించారు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో గురువారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో 4వ వార్డుకౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి చైర్మన్ గా, సూపర్వైజర్ ను కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన తర్వాత అమ్మాయిలకు, 21 సంవత్సరాలు దాటిన తర్వాత అబ్బాయిలకు వివాహం జరిపించాలని, ఈ లోపు వివాహం జరిపిస్తే బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం రెండు సంవత్సరాల జైలు శిక్ష ,జరిమానా ఉంటుందని హెచ్చరించారు. బాలల లైంగిక చర్యలకు గురి చేసినట్లైతే పోక్సో చట్టం 2012 ప్రకారం కనీసం ఏడు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. పిల్లలు లేని దంపతులు చట్టపరంగా దత్తత తీసుకోవాలని సూచించారు. బాల బాలికలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 112, 100, 1098 ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. కౌన్సిలర్ మాట్లాడుతూ బాలల పరిరక్షణకై ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉంటామని సమస్యల పరిష్కారానికి ఎల్లవేళల కృషి చేస్తామని తెలిపారు. అంగన్వాడీ టీచర్, వివో లీడర్, వివో సభ్యులు,ఏ ఎల్ ఎం ఎస్ సి సభ్యులు, కిశోర బాల బాలికలు పాల్గొన్నారు.

ముస్లింలకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ కొమురవెల్లి



కొమురవెల్లి మండల కేంద్రంలో గురువారం ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరవున బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కోఆప్షన్ లాల్ బాగన్ సర్పంచ్ సార్ల లతా, బి ఆర్ ఎస్ నాయకులు తలారి కిషన్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.


హలో గజ్వేల్ తమ్ముళ్లు.. నేను వస్తున్న

నవతెలంగాణ- గజ్వేల్



హలో గజ్వేల్ తమ్ముళ్లు.. నేను వస్తున్న. శుక్రవారం పొద్దంతా ఉదయం నుంచి రాత్రి 8 గంటల వరకు గజ్వేల్ పట్టణంలోనే మీతోనే ఉంటా అని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒకే రోజు భారీ ఎత్తున అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలం, శంకుస్థాపనలు మంత్రి చేతుల మీద చేయడానికి ఏర్పాటు చేశారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ నేతృతంలో పలు కార్యక్రమాలను మంత్రి చేతుల మీదుగా చేయించాలని నిర్ణయం చేశారు.. ఇందులో బాగానే మున్సిపల్ పరిధిలో 16వ వార్డులో బీసీ కమ్యూనిటీ హాల్, 17వ వార్డులో టిఎన్జీవో భవనంను మంత్రి హరీష్ రావు ప్రారంభోత్సవం చేస్తారు. అదేవిధంగా ముత్రాజ్పల్లిలో ముస్లిం మైనార్టీ గ్రేవ్ యార్డ్ ప్రహరీ గోడ, గజ్వేల్ పట్టణంలోని పిలిచేడు రోడ్డులో బటర్ఫ్లై లైట్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మంత్రి చేతుల మీద ప్రారంభం చేస్తారు. తూప్రాన్ రోడ్ వైద్య జంక్షన్ నుండి సంగుపల్లి వరకు బట్టర్ ఫ్లైట్లు ప్రారంభం చేస్తారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ హాల్ లో ల్యాబ్ టెస్టింగ్ భవనం ప్రారంభోత్సవం, సంగాపూర్ కమాన్ నుండి ఐఓసీ రోడ్డు వరకు బట్టర్ ఫ్లై లైట్లు ప్రారంభం చేస్తారు. సాయంత్రం 6:30 కు మదీనా మజీద్ లో ఇఫ్తార్ విందు రంజాన్ పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తున్నమని ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు హాజరవుతున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి నవ తెలంగాణతో తెలిపారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం 21 ఏప్రిల్ 2023



కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



నవ తెలంగాణ. హత్నూర

మండలం చిక్ మద్దూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి ప్రవీణ, గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని రూపొందించారని అందులో భాగంగా ప్రతి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఉచితంగా కంటి పరీక్షలు కళ్ళ అద్దాలు అవసరమైన వారికి శాస్త్ర చికిత్సలు మందులను అందజేస్తుందని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమామణి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ వినయ్ కుమార్, రాందాస్, ఏఎన్ఎంలు శ్రీలత వినయ్ కుమారి ప్రేమ ఆశా వర్కర్లు లక్ష్మి యశోద రేఖ మాజీ సర్పంచ్ శ్రీశైలం వార్డు సభ్యులు యశోద నాగేష్ హుస్సేన్ మల్లేశం శ్రీశైలం యాదయ్య కిషన్ ప్రతాపరెడ్డి నవీన్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కొలతల ప్రకారం రూ.275



నవ తెలంగాణ వట్ పల్లి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో పనులు చేస్తున్న కూలీలకు రోజుకు రూ.275 చెల్లిస్తామని డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు. అడిషనల్ పీడీ వామన్‌రావు తెలిపారు. మండలంలోని పో తుల బొగుడ.లో ఉపాధి పనులను డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు సాయి పేటలో నర్సరీని అడిషనల్ పిడి వామన్ రావు వేరువేరుగా పరిశీలించారు. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉదయం పూట 6 గంటల నుండి 10 గంటల వరకు కూలీలు పనులను చేపట్టినట్లయితే కొలతల ప్రకారం 275 రూపాయలు ప్రభుత్వ లెక్కల ప్రకారం చెల్లిస్తామన్నారు. అనంతరం రైతు వేదిక భవనంలో కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించి నర్సరీల పెంపుదలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమము లో మండల ప్రత్యేక అధికారి ఫిరంగి ఎంపీడీవో జగదీశ్వర్. ఎంపీ ఓ. యూసుబ్. తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పరీక్షకు గంట ముందుగా హాజరు కావాలి



నవ తెలంగాణ రాయికోడ్

రాయికోడ్ మండలంలోని అల్లాపూర్ గ్రామ శివారులో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఈ నెల 23 ఆదివారం టీజీ సెట్ 5వ తరగతి ప్రవేశ పరీక్ష జరుగనున్నట్లు ప్రిన్సిపాల్ మాన్వి చంద్ తెలిపారు. పాఠశాల కేంద్రంలో మొత్తం విద్యార్థులు 440 హాజరు కానున్నారని, పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు



నవతెలంగాణ జహీరాబాద్

మండలంలోని వివిధ అభివృద్ధి పనులకు మండల జడ్పిటిసి అరుణ మోహన్ రెడ్డి నిధులను కేటాయించారు. గురువారం మొగుడంపల్లి మండల్ లోని మాడిగి గ్రామానికి చర్చ్ కాంపౌండ్ వాల్ కోసం జడ్పిటిసి ఫండ్స్ ద్వారా రూ.5 లక్షలు, ఖాజా మల్కాపూర్ ఎస్సీ కమిటీ హాల్ కోసం రూ.5 లక్షలు మొగుడంపల్లి మండల్ జడ్పిటిసి పట్లోళ్ల అరుణ విజయహమోహన్ రెడ్డి ఫండ్స్ నుంచి అందజేశారు. కార్యక్రమంలో మాడిగి ఎంపిటిసి షకీల్, ఇప్పేపల్లి ఎంపిటిసి తుకారాం, ఖాజా మల్కాపూర్ సర్పంచ్ ప్రసాద్, మశ్చేందర్ పాల్గొన్నారు.

పండుగలకు పెద్దపీట



నవ తెలంగాణ - న్యాల్‌కల్

మండలంలో మైనార్టీ పండుగలకు గుర్తించి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఈదులపల్లి శివకుమార్ అన్నారు. మండలంలో ముంగి శివారులో ఎస్ఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ హాజరరయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, తహసీల్దార్ ఆంటోనీ, జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్, ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు సర్పంచులు నరసింహారెడ్డి, గౌసొద్దిన్, పాండురంగారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వినోద్, పీటర్, గౌస్, ఇమ్రాన్, రఫీయోద్దిన్, శివ శంకరయ్య స్వామి, ఇసంపటేల్, మజారోద్దీన్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీపై సమీక్ష సమావేశం



నవ తెలంగాణ వట్‌పల్లి

మండలంలో రెండో విడత గొర్రెల పంపిణీపై పశు వైద్యాధికారి అధ్యక్షతన రైతు వేదిక భవనంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కొత్తవారికి అవకాశం లేదని శువైద్యాధికారి పాండ్యాన్ తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఫిరాంగి. ఎంపీడీవో జగదీశ్వర్. మండల ఎంపిటిసిల పురం అధ్యక్షులు నరసింహులు. ఉమ్మడి రేగోడు మాజీ ఎంపీపీ పత్రి విట్టల్ ఆయా గ్రామాలకు చెందిన గొల్ల కురుమ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ -సదాశివపేట

ఆత్మకూరు ఎంపీటీసీ సత్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ ఆయనకు శాలువా, పూలదండతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, శ్రీధర్ రెడ్డి, బాబిల్గావ్ గ్రామ సర్పంచ్ నల్లొల్ల కుమార్, పోట్టిపల్లి సర్పంచ్ అశోక్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం



నవతెలంగాణ -సదాశివపేట

శ్రీ సంగమేశ్వర మందిరంలో బుధవారం రాత్రి మాధవానంద సరస్వతి పాదపూజ, కల్యాణ మహోత్సవం మాడుగుల సర్వోత్తమ శర్మ దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు ఉద్ధవ్ జోషి ఘనంగా నిర్వహించారు. జి.మోహన్‌రావు, బీఎన్ శంకర్రావు, బీఎన్ నారాయణరావు, మనోహర్ శర్మ, కిషన్ రావు, సత్యనారాయణ కులకర్ణి, నరసింహారావు, కౌన్సిలర్ ఆకుల శివకుమార్, మారేపల్లి చిన్న శివకుమార్, మునిగి మల్లేశం, సుధాకర్, రుద్రం, పరమేశ్వర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి











- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు

నవతెలంగాణ జహీరాబాద్

ఐకేపీ వీవోఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు అన్నారు. గురువారం స్థానిక దీక్షా శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెనుకడుగు వేయడం మంచి పరిణామం కాదన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చడంలో వీవోఏల పాత్రను ప్రభుత్వం గుర్తించాలన్నారు. గ్రామంలోని మహిళలకు సంఘాలుగా, గ్రూపులుగా ఏర్పాటు చేసి ఆ గ్రూపుల్లో కొనసాగేందుకు వీఊవోల పాత్ర చాలా కీలకమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ముస్తఫా నరసింహుల నారాయణ నాగరాణి రజిత పాల్గొన్నారు.

నవతెలంగాణ-గుమ్మడిదల: గుమ్మడిదల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఐకేపీ వీవోఏల నిరవధిక సమ్మెకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పుట్ట నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివోఏలతో వెట్టిచాకిరి చేయించుకొవడం సరైంది కాదని హెచ్చరించారు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమయ్యారని విమర్శించారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వివోఏ లా డిమాండ్లు ను పరిష్కరించాలని కోరారు కార్యక్రమంలో పిసిసి మెంబర్ కే శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి ఎంపిటిసి లు సురభి నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, నాయకులు పెంటరెడ్డి, బాలకృష్ణగౌడ్, శంకర్ యాదవ్, వెంకటేష్, నర్సింహరెడ్డి, ఆంజనేయులు, మహిపాల్ రెడ్డి, కిష్టగౌడ్, ఇప్ప రాంరెడ్డి, బాసిరెడ్డి, కొత్తపల్లి రాజు, శ్రీనివాస్, వినోద్, అశం మహిపాల్ రెడ్డి, అశోక్ గౌడ్, భాస్కర్, సుధాకర్, మల్లేష్ యాదవ్, దయాకర్ రెడ్డి, బాలరాజుయాదవ్,వాసుదేవరెడ్డి,సురేష్ గౌడ్, హరీష్, రోహిత్ రెడ్డి, సందీప్, యాదగిరి, అజార్, రాజు, గోపాల్ రెడ్డి, శంకర్, శిరీష, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ ఝరాసంగం: వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు పేర్కొన్నారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో గత మూడు రోజుల నుండి చేపడుతున్న వీవోఏల నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిన్న గాక మొన్న సెల్ఫ్ లో పనిచేస్తున్నటువంటి ఏపీఎంలను, సీసీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినట్లే వివోఎలను సైతం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. నిత్యం వారు గ్రామాలలో మహిళల ఆర్థిక అభివృద్ధికి, మహిళాలను సాధికారత వైపు తీసుకెళ్లేందుకు ఎంతో చొరవచుతున్నారని అలాంటి వారిని ప్రభుత్వం కేవలం మంత్రుల సమావేశాలకు లేక ముఖ్యమంత్రి సమావేశాలకు జన సమీకరణలు చేయడానికి మాత్రమే వారు గుర్తుకొస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇవాళ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాలను ప్రజల్లోకి తీసుకపోయేది వివో ఏలు మాత్రమే అని గుర్తు చేశారు. అలాంటి వారిని ప్రభుత్వం గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు. అధ్యక్షులు పద్మారాణి కార్యదర్శులు లింగమ్మ ప్రధాన కార్యదర్శి కాజామియా కోశాధికారి వసంత సిరాజ్ వదిన పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-పటాన్ చెరు: వీవోఏ ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీవోఏల సమస్యల పరిష్కారం కోసం గత 4 రోజులుగా చేస్తున్న నిరువధిక సమ్మెకు రాజయ్య గురువారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించటం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెర్ప్ నుండి ఐడెంటి కార్డులు, యూనిఫాం ఇచ్చి ప్రతి వివోఏ కి సాధారణ బీమా సౌకర్యం కల్పించాలని10 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగ బాధ్యతలో ఉండగా మరణించి వివో ఏ ల కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని. ఎస్ హెచ్ జి లకు రావలసిన బ్యాంకు మరియు శ్రీనిధి వీఎల్ఆర్ పూర్తిగా చెల్లించాలన్నారు. అభయహస్తం నగదు ప్రతి సభ్యురాలకు తిరిగి ఇవ్వాలని పేర్కొన్నారు.సంఘాలలో ఉన్న ప్రతి సభ్యురాలు కుటుంబానికి ఆమ్ ఆద్మీ యోజన, జనశ్రీ బీమా యోజన సౌకర్యం కల్పించాలని. సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలు కి ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. వివో ఏ ల గౌరవ వేతనం నేరుగా వారి బ్యాంకు ఖాతా లోనే జమ చేయాలని అన్నారు. వీవోఏల సమ్మెకు కిర్బీ, పార్లే యూనియన్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కిర్బీ నాయకులు నాగప్రసాద్, పార్లే నాయకుడు సంతోష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మీ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం దిగి రావాలని వాళ్లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నాగేశ్వరరావు సిఐటియు నాయకులు లకాన్, కిరణ్, రాజశేఖర్, శ్రీకాంత్, సుధాకర్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ వట్ పల్లి: వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గురువారం నాలుగో రోజూ సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో డ్వాక్రా గ్రూపు సంఘాలకు తోడుగా మహిళలకు రుణాలు నందించేందుకు కృషి చేస్తున్నది వివో ఏ లేనని వారు తెలిపారు. వివో ఏల పైన మహిళా సంఘాల ఒత్తిడి అధికంగా ఉన్నందున ఎస్ హెచ్ జి లకు వి ఎల్ ఆర్ అభయాసం డబ్బులు అందించాలని డిమాండ్ చేశారు. సమ్మె నాలుగు రోజులకు చేరినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన వివో ఏలు కార్యకర్తలు ధనలక్ష్మి సంజీవులు. శంకరయ్య. తదితరులు పాల్గొన్నారు.

22లోగా మంజీరా కుంభమేళా ఏర్పాట్లు పూర్తి చేయాలి

- సాధువులు, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండా ప్రణాళికతో అన్ని చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

న్యాల్కల్ మండలంలోని రాఘవాపూర్ పంచవటీ క్షేత్ర పరిసరాల్లో జరిగే గరుడ గంగ పూర్ణ మంజీరా కుంభమేళాకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఈ నెల 22లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులు, జహీరాబాద్ డివిజన్ అధికారులతో కుంభమేళ ఏర్పాట్ల పురోగతిపై జిల్లా ఎస్పీ రమణ కుమార్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 24 నుండి జరగనున్న కుంభమేళాకు వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే సాధువులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు. కుంభమేళాకు వచ్చే మార్గంతో పాటు నదీ తీరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.మంజీరా నదిలో భక్తుల కోసం స్నానఘట్టాలు ఏర్పాటు చేయా లన్నారు. మహిళలు, పురుషులకు వేరువేరుగా షవర్స్ ఏర్పాటు చేయాలని, వాటర్ ఫ్రెష్ గా వచ్చేలా చూసుకోవాలనీ, మహిళలు బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక షెడ్లు ఏర్పాటు చేయాలనీ,24 గంటలు నీటి సరఫరా ఉండాలని త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటర్ ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలని, షిఫ్టుల వారిగా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని డిపిఓ కు సూచించారు. ట్రాలీలు, ట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు చెత్త సేకరణ జరిగేలా చూడాలని డివిజనల్ పంచాయతీ అధికారికి ఎంపీడీవోకు సూచించారు. ఎండల తీవ్రత దృష్ట్యా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులను,సిబ్బందిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. కుంభమేళాకు కర్ణాటక, మహారాష్ట్ర ల నుండి హాజరయ్యే భక్తుల కోసం ప్రత్యేక బస్సులను నడపాలని,అదేవిధంగా అదనపు బస్సులను నడపాలని ఆర్టీసీ ఆర్ఎం కు సూచించారు. కుంభమేళా జరిగే రోజుల్లో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ ను సరఫరా చేసేలా చర్యలు తీసుకో వాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉండా లని, ఫైర్ ఇంజన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నది తీరాన గజ ఈతగాళ్ళ ను బోట్లతో సహా ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు.మద్యం అమ్మకాలు జరగకుండా అన్ని రకాల కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారికి ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యత విషయమై రోజుకు ముగ్గురు చొప్పున వెళ్లి తనిఖీ చేసేలా చర్యలు చేపట్టాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ కు సూచించారు. గుడికి సంబంధించి అలంకరణ, సైన్ బోర్డ్స్ ఏర్పాటు, చుట్టుపక్కల ముళ్ళ పొదల తొలగింపు, రూట్ వారీ డైరెక్షన్స్ ఉండేలా రూట్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఆర్డీఓ రమేష్ బాబుకు సూచించారు.వీఐపీ పార్కింగ్, ఇతర పార్కింగ్ ఏర్పాట్లను, ఘాట్స్ వద్ద బారికేడ్స్ తదితర ఏర్పాట్లను ఆయా అధికారులు ప్రణాళికతో చేయాలన్నారు.ఆయా శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కుంభమేళాను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సుదర్శన్, డీపీవో సురేష్ మోహన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, నీటిపారుదల, విద్యుత్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఎక్సైజ్, మహిళా శిశు సంక్షేమ, మత్స్య శాఖల జిల్లాఅధికారులు, జహీరాబాద్ నారాయణఖేడ్ రెవిన్యూ డివిజనల్ అధికారులు రమేష్ బాబు, అంబాదాస్, డీఎస్పీలు, న్యాల్కల్ మండల తహసీల్దార్ అంటోనీ, ఎంపీడీవో పాల్గొన్నారు.

నిర్మాణ రంగ కార్మికులకు నిపుణ్ శిక్షణ తరగతులు

ప్రారంభించిన జిహెచ్ఎంసి చీఫ్ సిటీప్లానర్ దేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ రామచంద్రాపురం

నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు నైపుణ్యం నాణ్యత భద్రత వంటి విషయాలలో శిక్షణ కల్పించేందుకు నిపుణ్ పేరుతో శిక్షణ తరగతులను ప్రారంభించారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్ నగర్ గ్రామంలో గల ముప్ప మెలోడీ కన్స్ట్రక్షన్స్‌లో గురువారం నిపుణ్ శిక్షణ కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి చీఫ్ సిటీ ప్లానర్ దేవేందర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అన్ని రకాల నైపుణ్యాలు, మెలకువలు తెలుసుకునేందుకు వారంరోజుల పాటు నిపుణ్ శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. కార్మికులకు సాధికారికత కల్పించడం తక్కువ సమయంలో ఎక్కువ పని చేసేలా నైపుణ్యంతో కూడిన మెలుకువలు, భద్రత పట్ల అవగాహన ఉండాలని అన్నారు. హైదరాబాదు నగరం రోజురోజుకు అభివృద్ధి చెందుతూ ఢిల్లీ ,ముంబై నగరాల కంటే అభివృద్ధిలో వేగంగా ముందుకు పోతున్నదని అన్నారు. గతంలో తక్కువ అంతస్తులు నిర్మాణంలో ఉండేవని ప్రస్తుతం 30 నుండి 50 అంతస్తుల వరకు హైరస్ బిల్డింగులు హైదరాబాద్ నగరంలో కడుతున్నారని అన్నారు. వయస్సు 18 నుండి 45 మధ్య ఉన్న వాళ్ళు ఈ శిక్షణ తరగతులలో పాల్గొని వారి నైపుణ్యాన్ని



పెంపొందించుకోవాలని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఆర్ఈడీసీఓ అధ్యక్షులు సునీల్ చంద్రారెడ్డి, సెక్రటరీ జనరల్ విజయసాయి, ముప్పా హెూమ్స్ చైర్మన్ వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రైవేట్ భవనంలోకి తరలించొద్దు



నవతెలంగాణ-సదాశివపేట

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రైవేటు భవనంలోకి తరలించొద్దని గురువారం సీపీఐ నిరసన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పివినోద మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో అనేక ప్రభుత్వ భవనాలు ఖాళీగా ఉన్నప్పటికీ ఉన్నత అధికారులు మాత్రం ప్రైవేట్ భవన్లోకి మార్చడానికి మొగ్గు చూపుతున్నారని తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ లక్ష్మి ఏం రమేష్ ఎండి ముస్తఫా ఉమర్ ముంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ జహీరాబాద్

అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఫైర్ అధికారి నరసింహారెడ్డి అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని నారాయణతో పాటు వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ సందర్భంగా అగ్నిమాపకంలో తీసుకోవాల్సిన భద్రత చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో నారాయణ ప్రిన్సిపాల్ శ్రీశైలం ఫైర్ సిబ్బంది శ్రీనివాస్, యాదగిరి, యూనిస్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ సహాయంపై ఆశావర్కర్లుకు అవగాహన



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వుల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ యస్. శశిధర్ రెడ్డి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె. హనుమంతరావు సంగారెడ్డిలోని దుర్గాబాయి మహిళ వికాస్ కేంద్రంలో ఆశావర్కర్లకు గురువారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వివిధ మండలాలకు చెందిన ఆశావర్కర్లకు గ్రామాలలో అన్నిరకాల సమస్యలు తెలుస్తుంటాయని, భూమి సమస్యలు, భూతగాదాలు, వివిధ రకాల మహిళ సమస్యలు ముందుకి వస్తుంటాయని, అందరు చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగివుండాలన్నారు. జడ్జి జే.హ్యుంతరావు దుర్గాయి మహిళ వికాసకంత్రం. మేనేజర్ సుగుణ , ఆశావర్కర్లుకి సంబంధాన్ని ప్రతినిధి సుందరి పాల్గొన్నారు.

ఎంఈఓను సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అవినీతికి పాల్పడిన జహీరాబాద్ మండల ఎంఈఓను సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించని ప్రవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ గురువారం డీఈవో సూపరింటెండెంట్ సురేఖకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అండ్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కశాపగ ఇమ్మయ్య, బహుజన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎర్రారం దేవదాస్, టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ వేణుగోపాల్, జన జాగృతి సేన అధ్యక్షులు బంగారు కృష్ణుడు మాట్లాడుతూ జహీరాబాద్ మండల పరిధిలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుస్తున్న పాఠశాలలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఎంఈఓపై చర్యలు తీసుకోవాలన్నారు. కనీసం పార్కింగ్ స్థలం, గ్రౌండ్ లేకుండా, పీఈటీ లేకుండా స్కూల్‌లో కొనసాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని తెలిపారు. ఎంఈఓ, ప్రయివేటు పాఠశాలపై చర్యలు తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్ఎస్ రాష్ట్ర నాయకులు అనిల్ టిఎస్ఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు పవన్ పోతురాజు పవన్, నవీన్ ప్రజా సంఘాల నాయకులు పోలీస్ రామచంద్రయ్య, సురేష్, విష్ణు, శివ కుమార్, శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్నది కాంగ్రెస్



నవతెలంగాణ మునిపల్లి

తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కాంగ్రెస్ అడ్డుకుంటున్నదని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో భూములు కోల్పోయిన రైతులకు, సీఎంఆర్ఎఫ్, షాదీముబారక్ చెక్కులు, రంజాన్ కానుకలను గురువారం మునిపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే క్రాంతికిరణ్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌తో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుంటే పరిశ్రమను అడ్డుకునేందుకు మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చారని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేందుకు దామోదర్, బాబుమోహన్ ప్రయత్నిస్తున్నారన్నారు. అందుకే వారికి గత ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. అనంతరం ముస్లింలకు రంజాన్, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ పైతర మీనాక్షి, ఎమ్మార్వో శివకుమార్, ఎంపీడీఓ అంజనీదేవి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మండల అధ్యక్షుడు సతీష్, పధాన కార్యదర్శి శశికుమార్?, డిప్యూటీ ఎమ్మార్వో కృపానందం, సర్పంచులు రమేష్, వీరన్నపాటిల్, శంకర్, విజయ్, భాస్కర్, మల్లేశం, కీర్తికుమారి, విశ్వనాథం, ఎంపీటీసీ రాజశేఖర్, యువత అధ్యక్షుడు ఆనంద్, మైనారిటీ మండల అధ్యక్షుడు మౌలానా తదితరులు పాల్గొన్నారు.

23న మెగా ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ జోగిపేట

ఈ నెల 23వ తేదీన జోగిపేట పట్టణంలోని ధ్రువ ఆసుపత్రి ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి డైరెక్టర్లు ఆకుల చిట్టిబాబు, సంతోష్, ఆస్పత్రి డాక్టర్ నవీన్ తెలిపారు. గురువారం స్థానిక ఆసుపత్రిలో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధ్రువ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరంలో జోగిపేట పట్టణం తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. చిన్నపిల్లల స్పెషలిస్ట్ డాక్టర్ భారతి, జనరల్ నవీన్, ఎముకలు, కీళ్ల వైద్యురాలు డాక్టర్ అనూష, చర్మవైద్య నిపుణురాలు డాక్టర్ సాయి పూజిత లు ఈ శిబిరంలో పాల్గొంటున్నారన్నారు. అనేక రకాల వైద్య చికిత్సలు నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి శిబిరం ప్రారంభమవుతుందని వారు అన్నారు.

సామాజిక కార్యకర్త ఇఫ్తార్ విందు



నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్ నిర్వహించిన ఇఫ్తార్ విందులో లౌకిక తత్వం నెలకొంది. గురువారం స్థానిక షత్కార్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వివిధ మత గురువులతో పాటు మైనార్టీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ పాల్గొని సందేశాన్ని ఇచ్చారు. వికాస తరంగిణి అధ్యక్షులు అల్లరి వీరేశం గుప్తా తో పాటు వివిధ మత గురువులు మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గం అన్ని వర్గాల వారికి సమాన ప్రాతిపదిక గల నియోజకవర్గం ఏ పండుగలు వచ్చినా అన్ని మతాలవారు సామూహిక చేసుకోవడమే ఇక్కడి ప్రాధాన్యత అన్నారు ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్ కు కృతజ్ఞతలు తెలియజేశారు జమాతే ఇస్లామి సంఘం నాయకులు నజీమ్ గోరి బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి రంజోల్ గ్రామ సిద్ధేశ్వర ఆశ్రమ పీఠాధిపతి లతోపాటు జహీరాబాద్ నియోజకవర్గం లోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ధన్యవాదాలు తెలియజేశారు.

నిరుపేద మైనార్టీలకు బహుమతుల అందజేత



నవతెలంగాణ రామచంద్రాపురం

రంజాన్ పండుగను పురస్కరించుకొని ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిరుపేద ముస్లింల కుటుంబాలకు నిత్యవసర వస్తువులను అందజేశారు. ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద మసీదులో రంజాన్‌తో తోఫాలను అందజేశారు.

పేద ముస్లింలకు రంజాన్ గిఫ్ట్



నవ తెలంగాణ - న్యాల్‌కల్

మండలంలో తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పేద ముస్లింలకు రంజాన్ పండుగకు కానుకలను గురువారం అత్నూర్ గ్రామ పంచాయతీ వద్ద మండల వైస్ ఎంపీపీ గౌసొద్దిన్ చేతుల మీద పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ గౌసొద్దిన్, నాయకులు సంగ్రామ్ పటేల్, రఫీయోద్దిన్, నీలయ్య గౌడ్, ఫయాజ్, పంచాయతీ కార్యదర్శి సరిన్ రాజ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
శుక్రవారం 21 ఏప్రిల్ 2023



జామియా మసీదులో రంజాన్ తోఫా పంపిణీ



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల కేంద్రంలోని జామియా మసీదులో గురువారం జామియా మసీదు కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి ఆధ్వర్యంలో మైనారిటీలకు కేసీఆర్ రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చాంద్ ఖురేషి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ముస్లిమ్ మైనారిటీలకు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను కొనియాడారు. కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీలకు చేస్తున్న మేలును ఎన్నటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణా రెడ్డితో పాటు మండల వైస్ ఎంపీపీ సుజాత శంకర్, ఎంపీటీసీ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ అశోక్ గుప్తా, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి బాబు, రైతు బంధు అధ్యక్షుడు లింగా రెడ్డి, జామియా మసీదు కమిటీ ఉపాధ్యక్షుడు ఎండీ ఖాదర్, కార్యదర్శి రబ్బానీ, వార్డు మెంబర్లు ఫరీద్, జమీర్, ఎస్ఎంసి చైర్మన్ బాకర్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

సంధ్య-9359 సన్నరకం వరితో అధిక దిగుబడులు



నవతెలంగాణ-మద్దూరు

నూజివీడు సీడ్స్ వారి సంధ్య- 9359 సన్నరకం వరి చీడ పీడలను తట్టుకుని రైతులకు అధిక లాభాలు తెచ్చిపెడుతున్నదని ఆ కంపెనీ ఎంప్లాయిస్ ప్రవీణ్ రెడ్డి, రంజిత్ రెడ్డి తెలిపారు. దూళ్మిట్ట మండలంలోని భైరాన్ పల్లి గ్రామానికి చెందిన యువ రైతు చింతల రాజు వ్యవసాయ క్షేత్రంలో గురువారం స్థానిక రైతులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంధ్యా-9359 వెరైటీతో రైతులకు మంచి దిగుబడులు వస్తున్నాయన్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ ఈ వెరైటీలో గతంతో పోల్చితే మంచి దిగుబడులు వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. చీడ పీడలను సమర్థవంతంగా తట్టుకొని మంచి గొలుసు వచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు మోటం శ్రీనివాస్, మేడిచెల్మి కృష్ణ, నందనబోయిన శ్రీనివాస్, చింతల రమేష్, మోటం రవి, జంగిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల క్రమబద్ధీకరణకు నెలాఖరులోగా గడువు

మనోహరాబాద్ తహశీల్దార్ బిక్షపతి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ప్రభుత్వ భూములలో అక్రమంగా ఇల్లు నిర్మించుకున్న వారు ఈ నెల 30 వ తేదిలోగా మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకొని క్రమబద్ధీకరించుకోవాలని మనోహరాబాద్ తహశీల్దార్ బిక్షపతి సూచించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఇల్లు కట్టుకున్న వారు క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2014 నుంచి 2020 లోపు ఇండ్లు కట్టుకున్న వారు అర్హులని, వారికి 58 59 జీవో ద్వారా ప్రభుత్వం క్రమబద్ధీకరణకు ఈ నెల 30 వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. 58 జీవో ప్రకారం 120 గజాలు ఎలాంటి రుసుము ఉండదని 59 జీవో ప్రకారం 120 స్క్వేర్ యాడ్స్ దాటిన వారికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం రుసుము ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ భూముల్లో ఇండ్లు కట్టుకున్న వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

పల్లె ప్రకృతి వనం ఏర్పాటు కోసం స్థల పరిశీలన

నీటిపారుదల శాఖ జేఈ కవిత



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల పరిధిలో బొమ్మారం గ్రామపంచాయతీ పరిధిలో బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు కోసం గురువారం నీటిపారుదల శాఖ జేఈ కవిత బొమ్మారం సర్పంచి శంకర్ యాదవ్ ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ ఆర్ఐ దన్‌సింగ్, ఏపీవో రాజులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. బొమ్మారం గ్రామపంచాయతీ పరిసరాల ప్రాంతంలో ఉన్న ఎర్ర చెరువులో ఐదు ఎకరాల స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. అన్నిటికీ అనుకూలంగా ఉన్న ప్రాంతమని త్వరలోనే బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసుకోవాలని స్థానిక సర్పంచ్ శంకర్ యాదవ్‌కు సూచించారు

అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎంపీపీ



నవతెలంగాణ-చేగుంట

చేగుంటలో సీఎంఆర్ కాలనీలో మండల పరిషత్ నిధుల నుంచి గురువారం అండర్ డ్రైనేజ్ పనులను ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి పనులు ప్రారంభించారు. అనంతరం ఎంపీపీ మా సుల శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిషత్ నిధుల నుంచి రూ.5 లక్షలతో కాలనీలో అండర్ డ్రైనేజీ నిర్మాణం పనులు ప్రారంభించామన్నారు. మిగతా పనులు కూడా కాలనీలో దశలవారీగా డ్రైనేజీ పనులు చేపడతామన్నారు. ఎంపీ ప్రభాకర్ రెడ్డి సహకారాలతో కాలనీలో సీసీ రోడ్డు పనులు కూడా త్వరలో చేపట్టి కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కాలనీ దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-కౌడిపల్లి

అప్పుల బాధతో రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెల్మకన్నలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన కర్రోళ్ల వెంకట్ రాములు (47) బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు నర్సాపూర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి మూడు ఎకరాల పొలం ఉండగా దిగుబడి సరిగా రాక అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టగా దిగుబడి రాకపోవడంతో అప్పుల భారం ఎక్కువైంది. దీనికి తోడు ట్రాక్టర్ కిస్తీ ఆరు నెలలకు ఒకసారి రూ.60 వేల చొప్పున కట్టలేక వడ్డీకి ఐదు లక్షల రూపాయలు అప్పు తేవడంతో అప్పులు భారమై మనోవేదన చెంది ఇంట్లోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు. మృతుని భార్య శ్యామల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బోదకాల నివారణపై అవగాహన కల్పించిన డాక్టర్ హరిప్రియ



నవతెలంగాణ-నిజాంపేట్

మండలంలోని నస్కల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ ఆవరణలో గురువారం బోదకాల వ్యాధి బాధితులకు ఫైలేరియా నివారణపై తీసుకోవలసిన జాగ్రత్తలపై బోదకాలు వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో 20 మంది బోదకాలు వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారికి ప్రభుత్వం నుంచి అందిస్తున్న కిట్లను డాక్టర్ హరిప్రియ, జిల్లా మలేరియా అధికారి కుమారస్వామి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ బోదకాలు క్యూలెక్స్ దోమ కాటు వలనబోదకాలు వ్యాధి వ్యాప్తి చెందుతుందని ఈ వ్యాధి సోకకుండా గ్రామస్తులు దోమ తెరలు వాడాలని అదేవిధంగా పరిసరాలు పరిశుభ్రతగా ఉంచుకోవాలని. బోదకాలు వ్యాధి సోకిన వారు తగు జాగ్రత్తలు చేపట్టాలని వైద్యులు తెలిపిన సూచనలను పాటించాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి విలువ ఉండకుండా మనం వాడుకునే డ్రమ్ములలో నీటి నిలువ ఎక్కువ రోజులు ఉంచరాదని, నీటి నిల్వ చేయడం వల్లే దోమలు వ్యాపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, సర్పంచ్ పంగ కవిత, ఉప సర్పంచ్ తీగల జ్యోతి, కార్యదర్శి మమత ఏఎన్ఎం రేణుక, ఆశ వర్కర్లు పుష్పలత, సంతోష, రేణుక, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ సద్వినియోగం చేసుకోవాలి

అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీపీ జెడ్పీటీసీ



నవతెలంగాణ-వెల్దుర్తి

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమలకు 75 శాతం సబ్సిడీపై గొర్రెలను పంపిణీ చేస్తుందని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పీటీసీ రమేష్ గౌడ్ అన్నారు. గురువారం మాసాయిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ అధ్యక్షతన రెండో విడత గొర్రెల పంపిణీపై ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ గొల్ల కురుమలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీలపై గొర్రెలను అందిస్తున్నట్లు తెలిపారు. రెండో విడతలో మంజూరు కానీ లబ్దిదారులు ఆందోళన చెందవద్దని త్వరలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. అనంతరం జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ వెల్దుర్తి మాసాయిపేట మండలాల్లో 384 మంది లబ్దిదారులు ఉండగా అందులో 2003 మందికి రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలో మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేఖారాసజ్ఞ, డాక్టర్ కావ్య ఎండి ఫజల్, గొర్రెల పెంపకం దారులు, అధ్యక్షులు పంచాయతీ కార్యదర్శులు గొల్ల కురుమ యాదవులు పాల్గొన్నారు

రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలి

నవతెలంగాణ-రేగోడు

లింగంపల్లి నుంచి సింధోల్ వరకు అధ్వానంగా ఉన్న రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని సింధోల్ సర్పంచ్ మంజుల నాగయ్య సామి అన్నారు. కాంట్రాక్టర్ రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాని సూచించారు.

ఛిద్రమవుతున్న చిన్నారుల జీవితాలు

- పరిశ్రమలను తనిఖీ చేయని, పర్యవేక్షించని కార్మిక శాఖ
- పట్టించుకోవాలని మండల ప్రజల వేడుకోలు



నవతెలంగాణ-నిజాంపేట

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఒక్కరిని చదివించాలని, బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మిద్దామని నాయకులు, అధికారులు పదేపదే చెప్తున్నారు తప్పితే ఎక్కడ అమలు చేసిన దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర పౌల్ట్రీ ఫామ్‌లో కార్మికులు పనిచేస్తున్నారని. పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన చిన్నపిల్లలు కోళ్ల ఫారాల్లోనే ఆటలాడుతూ వారి విలువైన జీవితాలను కోల్పోతున్నారని, కార్మికులను 12 గంటల పనులు చేయిస్తూ తక్కువ జీతాలు ఇస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కార్మికుల పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత పౌల్ట్రీఫాం యజమానులకే ఉంటుంది. కానీ అవేమీ పట్టించుకోకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ చిన్నారుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. కార్మికులకు కూడా పౌల్ట్రీ ఫాం యజమానులే ఇన్సూరెన్స్ చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ కార్మిక శాఖ మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ప్రతినెల పరిశ్రమలను తనిఖీలు చేయాల్సిన కార్మిక శాఖ మాత్రం పర్యవేక్షణ, తనిఖీలు చేయడం లేదంటూ గ్రామస్తులు ఆరోపించారు. సంబంధిత అధికారులు, కార్మిక శాఖ వెంటనే స్పందించి రామలింగేశ్వర పౌల్ట్రీ ఫాం యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. కోళ్ల పరిశ్రమలలో అధిక పని దినాలను చేపిస్తూ తక్కువ జీతాలు ఇస్తున్నారని కార్మిక శాఖకు విరుద్ధంగా పనులు చేపిస్తున్నారని శ్రమ దోపిడికి గురికాకుండా చూసుకోవలసిన కార్మిక శాఖ అధికారులు అదేమీ పట్టించుకోవడం లేదు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని వారి పిల్లలకు పాఠశాలల్లో చేర్పించే బాధ్యత యాజమాన్యాలు చేపట్టాలని, వీటిని అమలు చేసే బాధ్యత ప్రభుత్వాలపైనే ఉన్నది.

గొర్రెల పంపిణీకి కులధృవీకరణ పత్రం తప్పనిసరి



నవతెలంగాణ-నార్సింగి

ప్రస్తుత సంవత్సరం గొర్రెల పంపిణీకి కులధృవీకరణ పత్రం తప్పనిసరని ఎంపీడీఓ ఆనందమేరీ తెలిపారు. నార్సింగి మండల కేంద్రంలో ఎంపీపీ సబిత రవీందర్ అధ్యక్షతన ఎంపీడీఓ ఆనంద మేరీ ఆధ్వర్యంలో ఎంపీపీ కార్యాలయంలో సంకాపూర్, శేరిపల్లి గ్రామ గొర్రెల పథకం లబ్ధి దారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆనంద మేరీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ సారి కుల ధృవీకరణ పత్రం జత చేయడం తప్పనిసరన్నారు. కులధృవీకరణ పత్రం లేనివారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కులధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కలెక్టర్ కార్యాలయం నిర్దేశాల ప్రకారం రెండు రోజులలో ఇవ్వడం జరుగుతుందన్నారు, నామినీ వివరాలు తప్పక ఇవ్వాలని సూచించారు. సంకాపూర్ గ్రామానికి 65, శేరిపల్లి గ్రామానికి 35 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. లబ్దిదారులు తమ ఖాతాలలో తక్షణమే రూ.50 వేలు జమ చేస్తే ప్రభుత్వం ఆ రుసుములో నలభై మూడు వేల రూ.1,31,250లు అంటే డెబ్బై ఐదు శాతం సబ్సిడీ జోడించి ఇస్తుందన్నారు. ఒక్క యూనిట్‌కుగాను ఇరవై ఆడ, ఒక మగ గొర్రె ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మండల వెటర్నరీ డాక్టర్ జీవన్ ప్రతాప్ రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ ఇన్సూరెన్స్, గొర్రెల పెంపకం తదితర విషయాలను వివరించారు. జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు లింగా రెడ్డిలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు పాల్గొన్నారు.

శాస్త్రీయమైన విద్యా విధానానికై పోరాడాలి

ఎస్ఎఫ్ఐ విద్య వైజ్ఞానిక శిక్ష తరగతులు ప్రారంభం



నవతెలంగాణ-సంగారెడ్డి

శాస్త్రమైన విద్యా విధానానికి విద్యార్థులు పోరాడాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. జయరాజ్ అన్నారు. కేవల్ కిషన్ భవన్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జయ రాజు హాజరై శాస్త్రీయ ఆలోచన సమాజ పరిణామం అనే అంశంపై బోధించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగంపై చేస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై విద్యార్థులు పోరాడాలన్నారు. శాస్త్రీయమైన విద్య అందరికీ అందినప్పుడే అశాస్త్రమైన విద్యా విధానాలు పోతాయన్నారు. యువతకు అందరికీ ఉద్యోగాలు లభిస్తాయని దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం రద్దు చేసే వరకు విద్యార్థులు పోరాటాలు నిర్వహించి విద్యారంగాన్ని కాపాడుకోవాలన్నారు. విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్, రాజు గురు, శుద్దేవుల, అడుగుజాడలో నడిచి ఉద్యమ బాట పట్టి పోరాటాలు నిర్వహించాలని అన్నారు. విద్య వ్యాపారం చేయడానికి కార్పొరేట్ విద్యాసంస్థలు ఏర్పడుతున్నాయని వాటిని మూసివేసే విధంగా పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపైన ఉందన్నారు. ఈ తరగతులలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ సహకారదర్శి రాజేష్, మల్లేష్, హరీష్, విష్ణువర్ధన్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలతో మమేకమై ఉండాలి

మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని



నవతెలంగాణ-కొల్చారం

పోలీసులు ప్రజలతో మమేకమై ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. గురువారం కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించి సిబ్బంది విధులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాది దారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని సూచించారు. అలాగే ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ వాహనాలను నిరంతరం గస్తీలో తిప్పాలని సూచించారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు. జిల్లాలో పటిష్టమైన పోలీసు వ్యవస్థ ఉంటుందని, ప్రజలకు అన్ని విధాల రక్షణ, భద్రత ఉంటుందని పేర్కొన్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ సీసీ కెమెరాల టెక్నాలజీ ద్వారా ప్రజలకు మరింత దగ్గరై, సేవలు చేయడానికి సీసీ కెమెరాలు ఉపకరిస్తాయని తెలిపారు. అదేవిధంగా "నేను సైతం" కార్యక్రమాల ద్వారా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎస్పీ వెంట మెదక్ డీఎస్పీ సైదులు, రూరల్ సిఐ విజయ్, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది ఉన్నారు.

డబుల్ బెడ్ రూముల్లో నీటి కొరత

ఆందోళన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు
పండుగకు తాగడానికి నీళ్లు లేవు



నవతెలంగాణ-తూప్రాన్‌రూరల్/మనోహరాబాద్

మనోహరాబాద్ మండల కేంద్రంలో నిరుపేదలకు అందజేసిన డబుల్ బెడ్ రూంలలో గత నాలుగు రోజులుగా నీరు లేక లబ్ధిదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దాంతో గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున ముస్లిం హిందూ మహిళలు తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని గోడును వినిపించారు. గత నాలుగు రోజులుగా త్రాగునీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్టు, అలాగే 22న రంజాన్ పర్వదినం ఉండడంతో కనీసం స్నానం చేయడానికి కూడా నీరు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో తహసీల్దార్ బిక్షపతి ఆర్‌డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ అధికారులతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శి రూప గౌడ్‌తో మాట్లాడి వెంటనే నీటి సమస్యను తీర్చాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఉన్నారు.

దళిత రత్న అవార్డులను అందజేసిన మంత్రి



నవతెలంగాణ-వెల్దుర్తి

దళిత బాంధవుడు తెలంగాణ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా గురువారం హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు నంది సురేష్, మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు స్వామిలకు మంత్రి కొప్పుల ఈశ్వర్ దళిత రత్న అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సురేశ్, స్వామిలు మాట్లాడారు దళిత రత్న అవార్డును అందుకున్న తమకు దళితుల ఉద్ధరణకు మరింత భారం పెరిగిందన్నారు. అట్టడుగు వర్గంలో ఉన్న దళితులను ఏకతాటిపైకి తెచ్చి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగపర్చేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. దళితులపై ఎలాంటి సంఘటనలు ఎదురైన ఒక్క తాటిపైకి తెచ్చి ఎదుర్కొంటామన్నారు. మెదక్ జిల్లా దళితులందరికీ వెన్నుదన్నుగా ఉండి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు ఏ ఆపద వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరించే దిశగా ముందుంటామన్నారు దళితరత్న అవార్డును బహుకరించిన దళిత బాంధవుడు మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలిపారు.

మక్కరాజుపేటలో కంటి వెలుగు శిబిరం



నవతెలంగాణ-చేగుంట

అంధత్వాన్ని పారదోలలనే దృఢ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేసిందని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండలం మక్క రాజుపేట గ్రామంలో గురువారం రెండో విడత ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సర్పంచ్ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కంటి పరికరాలను పరిశీలించారు. కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని జ్ఞానేంద్రియాలోకెల్లా కళ్లు ప్రధానమైనవన్నారు. కళ్లను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కళ్ళు లేకుంటే ప్రపంచమే గుడ్డిగా కనిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బండి కవిత విశ్వేశ్వర్, ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి శంకర్ గౌడ్, వైద్య అధికారి అనిల్ కుమార్, ఫార్మసిస్ట్ పడగయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గోనె మైసమ్మ జాతర జరిగే ప్రదేశాన్ని పరిశీలించిన సీఐ



నవతెలంగాణ-వెల్దుర్తి

మైషాసుర మర్దిని గోనె మైసమ్మ జాతర నిర్వహించే స్థలాన్ని గురువారం తూప్రాన్ సీఐ శ్రీధర్, వెల్దుర్తి ఎస్సై మధుసూదన్ గౌడ్‌లు గోనె మైసమ్మ ఉత్సవ కమిటీతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు జాతర ఉత్సవాల సందర్భంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ఉండేందుకు గ్రామ పెద్దలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు ఎప్పటికప్పుడు ఆలయం వద్ద అప్రమత్తంగా ఉండి ఏమైనా ఆవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయాలని సూచించారు. ఈయన వెంట ఎంపీటీసీ మోహన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆముదం మాజీ జెడ్పీటీసీ జగ్గ అశోక్ గౌడ్, శేఖర్ గౌడ్, తోట నరసింహులు ఉన్నారు.

ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-కౌడిపల్లి

ఉరివేసుకొని మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బూరుగడ్డలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబీకులు పోలీసుల కథనం ప్రకారం రామని అనిత (32) భర్త 12 సంవత్సరాల క్రితం మృతి చెందాడు. అనిత ఎనిమిది సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని చింతల్‌లో కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతుంది. ఈ నెల 18వ తేదిన సొంత గ్రామం బూరు గడ్డకు పని నిమిత్తం కూతురు ప్రణితితో వచ్చింది. అదేరోజు సాయంత్రం కూతురు ప్రణతికి స్కాలర్షిప్ కోసం మీసేవలో దరఖాస్తు చేసి వస్తానని పంపించేసింది. 19వ తేదిన కూతురు అనితకు ఫోన్ చేస్తే ఎంతకీ ఎత్తకపోవడంతో అనుమానం వచ్చి గ్రామంలోని బంధువులకు ఫోన్ చేస్తే ఇంటికి వెళ్లి చూడగా ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అనిత జీవితంపై విరక్తి చెంది ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

ఫైనాన్స్ డీపీఎం రాజయ్య



నవతెలంగాణ-రాయపోల్

రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధరను కల్పించి ధాన్యం విక్రయించాలని ఉద్దేశంతో ఉద్దేశంతో ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని డీపీఎం రాజయ్య అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం రైతు వేదికలో కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ కల్పించారు. ఈ సమావేశానికి డీపీఎం రాజయ్య, సిఆర్పి విజయ, ఎంపీడీవో మున్నయ్య, ఏపీఎం దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రంలో పూర్తిస్థాయిలో రైతులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించాలన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఐకెపి కేంద్రం ఇన్చార్జిలకు బాధ్యత ఉందన్నారు. రైతులు పండించిన పంటను ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అవసరమైన సామాగ్రిని సమకూర్చుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నీడ, తాగునీరు మొదలైన వసతులు కల్పించడంలో జాగ్రత్త పాటించాలన్నారు. రైతులు వడ్లు తెచ్చిన వెంటనే సీరియల్ ప్రకారం టోకెన్ తీసుకొని పేరు నమోదు చేసుకోవాలన్నారు. తేమశాతం చూసి జల్లి పట్టించిన తర్వాతనే తూకం వేయాలన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని లారీలు లేదా ట్రాక్టర్ల మొదలగు వాహనాల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. అన్ని శాఖలతో, హమాలీలతో రైతులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతులు పండించిన పంటను విజయవంతంగా మిల్లులకు తరలించాలన్నారు. రాయపోల్ మండలంలోని ఐకెపి కేంద్రాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఎట్టి పరిస్థితులలో దళారులను కేంద్రాల వద్దకు రాకుండా చూడాలన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రశాంత్, ఐకెపి సీసీలు కిష్టయ్య ప్రవీణ్, నాగరాజు, రవీందర్, మండల సమైక్య అధ్యక్షురాలు శ్యామల, కార్యదర్శి అర్చన, వివోఏలు మల్లేశం, నర్సింలు, కృష్ణ, శోభ, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని చందాయ్ పేట గ్రామంలో మెదక్ బీజేపీమహిళా మోర్చా అధ్యక్షురాలు బెండ వీణ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు. గురువారం గ్రామంలో ఆమె పర్యటించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య, జిల్లా మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు గడ్డమీది సుజాత, మండల పార్టీ అధ్యక్షుడు చింతల భూపాల్, నియోజకవర్గ కో కన్వీనర్ చిలుకమర్రి గోవింద్, విశ్రాంత అధ్యాపకులు చుంచు యాదగిరి, జ్యోతి, పద్మ శోభన్, మహిళా పొదుపు సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు రంజాన్ తోఫాలు పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం మండలంలోని చందాయిపేట, మక్క రాజుపేట గ్రామాలలో గురువారం 40 మంది ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందజేశారు. సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, బక్కరాజుపేట సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్‌లు ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సంతోష్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు. గురువారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయంలో పేద ముస్లింల మహిళలకు చీరలు అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ మంత్రి హరీశ్‌రావు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి. రహీం, సొసైటీ చైర్మన్ కోలా రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గోవిందారం రవి, మార్కెట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు దేవులపల్లి గణేష్ నాయకులు దేవులపల్లి కనకయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు.

రంజాన్ తోఫా అందించిన సర్పంచ్



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి గ్రామంలోని ముస్లిం సోదరులకు ప్రభుత్వం అందించిన రంజాన్ తోఫాను సర్పంచ్ బద్దిపడగా లలితా కృష్ణారెడ్డి ముస్లిం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరుల కోసం రంజాన్ తోఫాను పంపించడంతో వారికి అందించినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ బాదల్ తదితరులు పాల్గొన్నారు.

నాలుగు కిలో మీటర్లు..400 గుంతలు

- ఓవర్ లోడ్ టిప్పర్లతో ధ్వంసమైన రోడ్డు
- ప్రయాణికులకు నరకం
- క్రషర్ యాజమాన్యులకు కాసులపంట
- పట్టించుకోని అధికారులు
- సీఎం మండలంలో రోడ్ల పరిస్థితి అధ్వానం
- దుమ్మూదూళితో పంట చేన్లకు నష్టం



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం సిఎం కేసీఆర్ సొంత మండలం మర్కుక్ మండలంలోని అంగడికిష్టాపూర్ నుంచి ఇప్పలగూడెం 4 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ రెండు గ్రామాల మధ్య గల గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి శివారులో ఏఎంఆర్, ఎస్ఎస్ఐపి, తిరుమల క్రషర్లు ఉన్నాయి. ఈ క్రషర్లలో తయారైన డస్టు, కంకర ఇతర మండలాలకు ఈ రోడ్డు గుండా వెళ్ళి టిప్పర్లు ఓవర్ లోడ్‌తో.. అతివేగంగా వెళ్లడంతో 4 కిలోమీటర్ల రోడ్డు 400 గుంతల మయంగా మారింది. దీంతో ఈ రోడ్డు గుండ వెళ్లే ప్రయాణికులకు పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయని వాహన శోదకులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు పక్కనే అంగడి కిష్టాపూర్ డంపింగ్ యాడ్ ఉంది.డంపింగ్ యాడ్ కు వెళ్ళాలంటే అంగడి కిష్టాపూర్ నుండి 2 కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సింది.గ్రామంలో ఉదయమే పారిశుధ్య కార్మికులు తడి,పోడి చెత్తను సేకరించి ట్రాక్టర్ లో వెసుకుని డంపింగ్ యాడ్ కు వెళ్ళుతున్న క్రమంలో అర్థ మీటర్లు లోతు ఉన్న గుంత లలో ట్రాక్టర్ పడి చెత్త మొత్తం రోడ్డు పైనే పడిపోతుందని,కింద పడ్డ చెత్తను ట్రాక్టర్ లో వేయటం నరకం చూస్తున్నామని కార్మికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో 6 నెలల క్రితం ఓవర్ లోడ్ తో కంకరను వేసుకుని టిప్పర్లు అతివేగంగా అంగడి కిష్టాపూర్ నుండి వెళ్ళడంతో రోడ్డు పైన కంకర పడిపోవడంతో చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు టిప్పర్లను నిలివేశారు.అప్పటి నుండి ఈ రోడ్డు టిప్పర్లు నడపలేదు.గత వారం రోజులుగా క్రషర్ల యాజమానులు వారి పలుకుబడిని ఉపయోగించి పోలీసుల అండదండలతో మళ్లీ టిప్పర్లను నడుపుతున్నారు.ఇందేమిటని అంగడి కిష్టాపూర్ గ్రామస్థులు మళ్లీ టిప్పర్లను అడ్డుకున్నారు.దీంతో క్రషర్ల యాజమానులు మర్కుక్ పోలీసుల అండదండలతో అంగడి కిష్టాపూర్ గ్రామస్థులను బెదిరిస్తూ,యదావిదిగా టిప్పర్లను నడుపుతున్నారని గ్రామస్థులు తెలిపారు.ఈ విషయమై మర్కుక్ ఎస్ఐ హరిశ్ ను వివరణ కోరాగా క్రషర్ల యాజమానులు,గ్రామస్థులు సమస్య పరిష్కారం కోసం మాట్లాడుకున్నారని,మా ప్రమేయం లేదన్నారు.

చెత్త ట్రాక్టర్ వెళ్ళాలంటే నరకం



అంగడి కిష్టాపూర్ డంపింగ్ యాడ్ కు వెళ్ళాలంటే ఈ రోడ్డు గుండా రెండు కిలోమీటర్లు ప్రయాణించాలి.చెత్త ట్రాక్టర్ వెళ్ళాలంటే గంటకు పైగా సమయం పడుతుంది. చెత్త మొత్తం కింద పడటంతో ప్రతి రోజు తమకు నరకం కనబడుతుందని కార్మికులు వాపోయారు.

- లింగని రమేష్ పారిశుధ్య కార్మికుడు

కాలినడకకే కష్టంగా ఉంది.



ఈ రోడ్డు పైన నడవాలంటే కాలినడకకే కష్టంగా ఉంది.పెద్ద పెద్ద గుతంలుగా మారి పానాది వలే ఉంది.

- రైతు బెస్త సుధాకర్ గ్రామస్థుడు

ఈ దుమ్ముదూళితో పంటలకు నష్టం



ఈ రోడ్డు గుండా వెళ్ళి టిప్పర్లు ఓవర్ లోడ్ తో వెళ్ళటంతో తార్ రోడ్డు కాస్త గుంతల మయాంగా మట్టి రోడ్డు గా తయారై పక్కనే ఉన్న పంట పోలాలలోకి దుమ్ము దూళి చేరి కూరగాయల పంటల నష్టం జరగటంతో పాటు రైతులకు దుమ్ము తో రోగాల బారిన పడుతున్నారు.

- కుమ్మరి కర్ణాకర్ గ్రామస్థుడు

అంధత్వరహిత తెలంగాణను సాధించడమే సీఎం లక్ష్యం

- ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్



నవతెలంగాణ-చేర్యాల

ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడొద్దని, అందత్వ రహిత తెలంగాణను సాధించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని ఎంపీపీ ఉ ల్లంపల్లి కరుణాకర్ అన్నారు. మండల పరిధిలోని పెద్దరాజుపేట గ్రామంలో గురువారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సర్పంచ్ నూనె వెంకటేశంతో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డిపల్లి, పెద్దరాజు పేట ఎంపీటీసీ గూడూరు బాలరాజు, ఉప సర్పంచ్ రాము, క్యాంపు మెడికల్ ఆఫీసర్ రమ్య,పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఏఎన్ఎం రాధిక, యూత్ అధ్యక్షుడు బాలకిషన్, నాయకులు నర్సింహులు, బాల గౌడ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సందర్శించిన డీఎం అండ్ హెచ్ఓ

మండల పరిధిలోని కడవేరుగు, పెద్ద రాజుపేట గ్రామాలలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు వైద్య శిబిరాలను డీఎం అండ్ హెచ్ ఓ కాశీనాథ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గూర్చి అడిగి తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త పాటించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని బొంపల్లి ఎస్సై గంగరాజు అన్నారు. గురువారం భూంపల్లి, అక్బర్పేట్‌కు చెందిన ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ తమ వాహనాలకు సంబంధించి సరైన కాగితాలు/ డాక్యుమెంట్స్ ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, యూనిఫామ్ తప్పనిసరిగా కలిగిఉండాలన్నారు. రోడ్డుపైన ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వంటి విషయాలపైన అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది ఆటో డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుండారంలో ఇష్టానుసారంగా సీసీ రోడ్ల నిర్మాణం

- పర్యవేక్షించని సంబంధిత అధికారులు
- నాసిరకం నిర్మాణ సామాగ్రితో తలెత్తున్న నాణ్యత



నవతెలంగాణ-బెజ్జంకి

జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం నిధులతో చేపడుతున్న సీసీ రోడ్లను గుత్తేదారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిర్మాణం చేపడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గుండారంలో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణంలో గుత్తేదారు తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నాసిరకం సామాగ్రితో నిర్మాణం చేపడుతున్నా సంబంధిత అధికారులు పర్యవేక్షించడం లేదని గ్రామంలోని పలువురు ఆరోపిస్తున్నారు. ఉపాధి హామి నిధులు దుర్వినియోగమవకుండా సంబంధిత అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించి సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా గుత్తేదారుపై సత్వర చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. పంచాయితీ రాజ్ శాఖ ఏఈ ఎండీ మజీద్‌ను వివరణ కోరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను సందర్శించి పర్యవేక్షణ చేస్తామని తెలిపారు.

ఉపాధి హామీ పని 200 రోజులకు పెంచాలి

- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-రాయపోల్

ఉపాధి హామి కూలీలకు సంవత్సరానికి వంద రోజుల నుంచి 200 రోజులకు పని దినాలు పెంచాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఉపాధి హామి చట్ట పరిరక్షణకు డిల్లీ జంతర్ మంతర్‌లో 100 రోజుల ధర్నా జరుగుతుందన్నారు. 57వ రోజు ధర్నాలో డీబీఎఫ్ ఆధ్వర్యంలో కూలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కూలీల వలసల నివారణకు అమలులోకి వచ్చిన ఉపాధి హామి పథకం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కూలీ వ్యతిరేక విధానాల వల్ల కూలీలు తిరిగి వలస వెళ్ళాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఏడాదికి వంద రోజుల పనిని కేవలం సగటు 40 రోజులు మాత్రమే కల్పిస్తున్నారన్నారు. కనీస వేతనాలు చెల్లించకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారన్నారు. ఎన్.యంఎస్.ఎస్, ఆధార్ లింక్, నూతన బ్యాంకు ఖాతాల తీసుకోవాలనే ఆదేశాలతో కూలీలు అవస్థల పాలవుతున్నారన్నారు. ఉపాధి హామీ హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలతో మోడి ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, సుమన్, నిర్మల, రాజశేఖర్, విద్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబాలకు ఎస్ఆర్ఎఫ్ అధినేత పరామర్శ



నవతెలంగాణ -దుబ్బాక రూరల్

ప్రపంచానికి సమాచారం అందించే కలం వీరులు ప్రతినిత్యం ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారు. కానీ ఆ జర్నలిస్టుల బతుకుల్లో మాత్రం వెలుతురు లేదని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. ఇటీవల దుబ్బాక మండలం సాక్షి రిపోర్టర్ పరశురామ్ గౌడ్ తల్లి మృతి చెందారు. అలాగే టీవీ9 రిపోర్టర్ యాదగిరి తండ్రి ఎల్లయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని గురువారం జర్నలిస్టుల కుటుంబాలను ఎస్ఆర్ఎఫ్ అధినేత పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభం మీడియా అని అలాంటి మీడియాలో పనిచేసే జర్నలిస్టులు నిత్యం ఉదయం లేచింది మొదలు ఎండనక వాననక గ్రామాలలో తిరుగుతూ సమాచారాన్ని సేకరించి ప్రపంచానికి తెలియజేస్తారని, అలాంటి జర్నలిస్టుల బతుకులు మాత్రం అగమ్యగోచరంగా ఉన్నాయన్నారు. సాక్షి రిపోర్టర్ పరశురాం గౌడ్ తల్లి లచ్చమ్మ, టీవీ9 రిపోర్టర్ యాదగిరి తండ్రి ఎల్లయ్య మృతి చెందడం చాలా బాధాకరమని, వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే వీరి కుటుంబ పరిస్థితులు కూడా పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నాయని, ఇలాంటి ఆపద కాలంలో జర్నలిస్టులకు భరోసాను కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జర్నలిస్టు కుటుంబాలను ఓదార్చి మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, జర్నలిస్ట్ పుట్ట రాజు, ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, జర్నలిస్టులు మూర్తి నరేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,ఆస్క రాజు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తరలింపుపై చర్యలు చేపట్టాలి

- తహశీల్దారుకు కాంగ్రెస్ శ్రేణుల వినతి



నవతెలంగాణ-బెజ్జంకి

అధికారుల అనుమతుల్లేకుండా రోడ్డు నిర్మాణ పనుల పేర అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్‌కు కాంగ్రెస్ శ్రేణులు వినతిపత్రం అందజేశారు. మండల బీఆర్ఎస్ నాయకుల అండంతో తోటపల్లి శివారులోని వరదకాల్వ మట్టిని అభివృద్ధి పనుల పేరునా పదుల సంఖ్యలోని వాహనాల ద్వార తరలిస్తూ యథేచ్చగా మట్టి దందా నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అధికారులు ప్రజల్లో తమ గౌరవాన్ని నిలబెట్టుకునేలా వ్యవహరించి వరదకాల్వ మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి తమ చిత్త శుద్ధిని చాటుకోవాలని కాంగ్రెస్ శ్రేణులు కోరారు. శానగొండ శ్రావణ్, డీపీ రావు, మెట్ట నాగారాజు, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ సంస్థను ఆదరించాలి



నవతెలంగాణ-నంగునూరు

ఆర్టీసీ సంస్థను ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు ఆదరించి లాభాల బాటలో పయనించేలా చూడాలని సిద్దిపేట డిపో మేనేజర్ వై.సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా గురువారం నంగునూరు బస్టాండ్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్‌లతో కలిసి మాట్లాడారు. ప్రజలు ఆర్టీసీలో ప్రయాణించి సుఖంగా గమ్యస్థానాలకు చేరాలన్నారు. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలు తెచ్చుకోవద్దన్నారు. టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎం.డి. సజ్జనార్ ఆదేశాల మేరకు ప్రతివారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఆర్టీసీ 12 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచిత, వికలాంగులకు కల్పిస్తున్న రాయితీ బస్సు పాసుల వివరాలను వెల్లడించారు. నంగునూరు మండల కేంద్రానికి రెండు షటిల్ సర్వీసులను వేయాలని డీఎంకు విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ వాహనాలను ఆదరించకుండా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణిస్తే బస్సులు వేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం వికలాంగులకు 50 శాతం రాయితీతో అందిస్తున్న బస్సు పాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు కట్కూరి యాదగిరి, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ఆర్టీసీ సీఆర్సీ బాలకిషన్ గౌడ్, బస్సు పాస్ ల ఇంచార్జీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి పనులు బేష్

- మహారాష్ట్ర రైతుల బృందం కితాబు



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులు, అభివృద్ధి బేష్‌గా ఉన్నాయని మహారాష్ట్ర అమరావతి రైతులు కితాబిచ్చారు. గురువారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, మర్కుక్‌లో మహారాష్ట్ర కు చెందిన రైతుల బృందం పర్యటించారు. ఈ సందర్భంగా మర్కుక్ పర్యటనకు వచ్చిన మహారాష్ట్ర రైతుల బృందానికి మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మర్కుక్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను , ప్రాజెక్టుల నిర్మాణం గురించి క్షుప్తంగా వివరించారు. మర్కుక్ మండల కేంద్రంలోని రైతు వేదిక, కొండపొచమ్మ సాగర్ పంప్ హౌస్, డ్యాంను పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వటం జరుగుతుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, రైతు భీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టారని రైతులకు ఎఫ్డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ భాస్కర్, ఎవో నాగేందర్ రెడ్డిలు మహారాష్ట్ర రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ పీపీసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, కొండపోశమ్మ ఆలయ డైరెక్టర్ మాదవరెడ్డి, ఉపసర్పంచ్‌లు కనకయ్య, జగదీశ్ సింగ్ ఎఈవోలు రజినికాంత్, విష్ణు, అశ్విని, నాయకులు జి.గోపాల్ రెడ్డి, రాజన్నగారి సుధాకర్ రెడ్డి, అవులకాడి పర్శురాం, గీసు మల్లేశం, పుట్ట రవి, తదితరులున్నారు.

సొంత నిధులతో గ్రామాభివృద్ధి

- యువత గ్రామ అభివృద్ధికి సహకరించాలి
- అందె గ్రామ సర్పంచ్ సుక్క శంకర్





నవతెలంగాణ-మిరుదొడ్డి

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదంతో గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం ఎంతగానో శ్రద్ధ చూపుతున్నారు. గ్రామంలో నర్సరీలు, డంపు యార్డ్‌లు, స్మశాన వాటిక, వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అదే మాదిరిగా సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందె గ్రామ సర్పంచ్ తన సొంత నిధులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా సర్పంచ్ శంకర్ తన సొంత నిధులతో గ్రామాభివృద్ధి కోసం ఎంతో ఖర్చు చేశారు. సర్పంచ్ శంకర్ గ్రామ ప్రజలకు పంచాయతీ నిధులు కాకుండా స్వయంగా తన సొంత ఖర్చుతో గ్రామంలోని మినీ వాటర్ ట్యాంకు, పోచమ్మ గుడి వద్ద బోరు, కుర్మ సభ్యులకు బీరప్ప పండుగకు బోరు వేయించారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కాకుండా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు స్వతహాగా ఖర్చు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం అందించే నిధులతో పాటు, ఇతర నిధులను స్వతహాగా సమకూర్చుకొని గ్రామాన్ని అభివృద్ధి రంగంలో నిలపడం జరుగుతుందన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి పర్చడానికి యువత ముందుండి సహకరించాలని కోరారు. కులమతాలకతీతంగా గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గ్రామంలో కుల సంఘాలు, సీసీ రోడ్లు మురికి కాలువలతో పాటు విద్యార్థులకు పాఠశాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు.

పోలీసులకు సీపీఆర్‌పై శిక్షణ తప్పనిసరి

- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పోలీస్ అధికారులు సిబ్బంది సీపీఆర్‌పై శిక్షణ తీసుకొని ఉండాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలో తిరుమల గార్డెన్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సబ్ డివిజన్‌లోని పోలీస్ సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ నిర్వహించారు. గుండెపోటు, కార్డియార్టిస్ట్‌కు మధ్య తేడాలు, లక్షణాలను వైద్యులు చక్కగా వివరించారు. సీపీఆర్ చేసేప్పుడు రెండు చేతులతో రెండు నిమిషాల వ్యవధిలో ఐదు సార్లు ఒక్కో సారి 30 సార్లు ఛాతిపై రెండు ఇంచులు లోపలికి, పైకి వత్తాలని తెలుపుతూ ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకునే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ సీపీఆర్ శిక్షణ కార్యక్రమం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ ఐలేని అనిత, చేర్యాల సిఐ శ్రీనివాస్ రెడ్డి, సిఐ ఎర్రోళ్ల కిరణ్, ఎస్సై తోట మహేష్, డాక్టర్ సౌమ్య, డాక్టర్ నిర్మా, డాక్టర్ వినోద్ , డాక్టర్ లావణ్య, ఆర్ బి ఎస్ కే, డాక్టర్ లిచేంద్ర, ఆర్ బి ఎస్ కే, డాక్టర్ రమ్య జి షబాధా ప్రకాష్, సిహెచ్ఓ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్

పాత పెన్షన్ విధానం అమలు చేయాలని పాత పెన్షన్ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు తాళ్ల నాగరాజు అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల 5 రాష్ట్రాలు జార్ఖండ్, రాజస్థాన్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, చత్తీస్‌గడ్‌లలో అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే మన రాష్ట్రంలో కూడ అమలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షం లో వివిధ దశలలో ఉద్యమం చేయాల్సిన అవసరం ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్నదని పాత పెన్షన్ ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు తాళ్ల నాగరాజు కోరారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మద్దూరు వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం వైస్ ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రతి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తుందని ఆమె తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా కంటి అద్దాలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మద్దూరు దూల్మిట్ట మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, సర్పంచులు దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, బొల్లు, కృష్ణవేణి, చంద్రమౌళి, పిఎసిఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, డాక్టర్ రజిత, సిహెచ్ఓ శేషగిరి, వైద్య సిబ్బంది వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-నంగునూరు

రైతుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమం పథకాలు ప్రవేశపెట్టారని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలో 37 మంది రైతులకు స్పింక్లర్ సెట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరికరాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు చౌడుచెర్ల జయపాల్ రెడ్డి, నల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు రహీమ్ పాషా, మార్కెట్ కమిటీ సభ్యులు రేకులపల్లి వెంకట్ రెడ్డి, వల్లపురెడ్డి మోహన్ రెడ్డి, వార్డ్ సభ్యులు వల్లపురెడ్డి జయపాల్ రెడ్డి, గోటూరి రాజిరెడ్డి, దేవులపల్లి గణేష్, బీఆర్ఎస్ నాయకులు దేవులపల్లి కనకయ్య, చింతల కిష్టయ్య, తుమ్మకోలు రవీందర్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారులు బాలాజీ, స్పింక్లర్ కంపెనీ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు

నవతెలంగాణ-చేర్యాల

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఒగ్గు రాజు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 73వ పుట్టినరోజు సందర్భంగా టీడీపీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒగ్గు రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందదానికి చంద్రబాబే ముఖ్య కారణమన్నారు. తెలంగాణలో ఐటీ, సాఫ్ట్‌వేర్, బయోటెక్ తదితర అనేకమైన కంపెనీలు, సంస్థలు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబునాయుడికే దక్కిందన్నారు. రానున్న కాలంలో తెలుగుదేశం రెండు తెలుగు రాష్ట్రాలలో అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బీర్ల శ్రీరాములు, మండల ఉపాధ్యక్షులు కూరారం బాల నర్సయ్య, ఎండి. ఎక్బాల్, ఎడమల శ్రీనివాస్ రెడ్డి, పాము శివలింగం, కమలాపురం కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లో గల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఆరాధన స్వాములచే ఆళ్వార్ దివ్య ప్రబంధ సేవాకాలం స్వామికి ఆరగింపు, తీర్థప్రసాద వితరణ, గురువారం సుప్రభాతం సేవ, పాంచరాత్ర ఆరాధన, తిరుప్పావై సేవాకాలం ప్రబంధ ప్రబంధ సేవాకాలం నమ్మాళ్వార్ పరమపద ఉత్సవములను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తుప్పతి బిక్షపతి మాట్లాడుతూ శుక్రవారం విష్ణుసహస్రనామ పారాయణం, బ్రహ్మోత్సవ ఆరంభం, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనము, రక్షా బంధనం, రుత్విగ్వరణం, అంకురారోపణం, దేవతాహ్వానం తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు రాజన్నగారి సుధాకర్ రెడ్డి, మొర్సు కర్ణాకర్ రెడ్డి, పురోహితులు కార్తీక్ శర్మ భక్తులు, గుండా శ్రీనివాస్ గుప్త, కుమార్ గుప్త, భక్తులు, తదితరులున్నారు.

వర్క్ సైట్ విద్యార్థులకు వస్తువులు పంపిణి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని ఇటుకబట్టీల వద్ద ఏర్పాటు చేసిన వర్క్ సైట్ పాఠశాలలో గురువారం విద్యార్థులకు తొమ్మిది రకాల వస్తువులను జిల్లా అధికారి భాస్కర్ శ్రీరాజ్ పంపిణీ చేశారు. 61 మంది విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బలపాలు, నోట్ బుక్కులు (సింగల్, డబుల్ రూల్), వర్క్ బుక్కులు,పెన్సిల్స్, చాక్ పీస్, బ్లాక్ బోర్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేశి రెడ్డి, సి ఆర్ పి స్వామి, ఎం ఐ ఎస్ రాజశేఖర్, సంజీవ్ పాల్గొన్నారు.

సేవ కార్యక్రమాలకు నిలయం సిద్దిపేట

సిద్దిపేట ఫౌండేషన్ సేవలు మరువలేనిది
బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి



నవ తెలంగాణ-సిద్దిపేట

సేవా కార్యక్రమాలకు సిద్దిపేట నిలయంగా మారిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని సిద్దిపేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మిలన్ గార్డెన్‌లో నిరుపేద ముస్లింలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నేలలో పుట్టిన సాదత్ నజీర్ విదేశాల్లో ఉంటూ కుల మతాలకతీతంగా సేవలు అందిస్తున్నారన్నారు. విదేశాల్లో ఉన్నా పుట్టిన గడ్డకు సేవలందించడం ఎంతో గొప్ప విషయమన్నారు. సిద్దిపేట ఫౌండేషన్ స్థాపించిన సాదత్ నజీర్ సిద్దిపేటలోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అనేక చోట్లలో ఆయన సేవా కార్యక్రమాలను విస్తరించి , నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఫౌండేషన్ సమన్వయకర్త లయిక్, కో ఆప్షన్ నెంబర్ సయిద్, బీఆర్ఎస్ నాయకులు ఫయాజ్, మోయిస్, చంద్, శ్రీను పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి



నవ తెలంగాణ మిరు దొడ్డి

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న బొంపల్లి మాజీ సర్పంచ్ బొమ్మ నారాగౌడ్ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం పరామర్శించారు. అక్బరుపేట-భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి సంబంధించిన మాజీ సర్పంచ్ బొమ్మ నారగౌడ్ గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు సనత్నగర్లోని ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఈ రోజు మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలు డాక్టర్ల తో అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అన్నారు.నారాగౌడ్ ని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడిస్తూ ధైర్యంగా ఉండాలని ఏదైనా అవసరం వస్తే అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు.ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారితో డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య బిఆర్ఎస్ నాయకులు ఎరుమని దుబ్బరాజం వడ్ల ప్రభాకర్ దోమకొండ నర్సింలు అయితం శ్రీనివాస్ బొల్లు స్వామి నందాల కిషన్ రజిని రంజిత్ నాగరాజు తదితరులు ఉన్నారు.

అన్ని మతాలకు ప్రాధాన్యతనిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి మతానికి సమాన ప్రాధాన్యతనిస్తూ అందరి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లీం సోదరులకు అందజేస్తున్న రంజాన్ తోఫాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందువులకు బతుకమ్మ, ముస్లీంలకు రంజాన్, క్రిస్టియన్ సోదరులకు ప్రతి మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ అందరికి పండగలను ఘనంగా నిర్వహించుకునే విధంగా ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఎవరైనా పండగల పూట కొత్త బట్టలు లేకుండా నిరాశ పడకూదదని ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలనే లక్ష్యంతో పండగలకు తోఫాలను, బట్టలను, చీరలను అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్, తహశీల్దార్ భిక్షపతి, కాళ్ళకల్ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, కోఆప్షన్ సభ్యులు మున్వర్, పక్కిబండ సర్పంచ్ పూల అర్జున్, చెట్లగౌరారం సర్పంచ్ నర్సయ్య, మైనారిటీ నాయకులు పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, అన్వర్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్‌లతో పాటు ముస్లీం మైనారిటీ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవ తెలంగాణ,-గజ్వేల్



మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో రంజాన్ పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ముస్లింలకు అందిస్తున్న బట్టలను మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని కులాలను మతాలను గౌరవిస్తూ వారి సంక్షేమనికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనన్నారు. మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాల మధ్య వారి వారి పండుగలు నిర్వహించుకోవాలనే ఉద్దేశంతో హిందువులు క్రిస్టియన్లు ముస్లింలకు ఇలా అన్ని వర్గాలు ప్రజలను సమంగా ఆదరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబందు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, అహ్మద్, నిజామోద్దీన్, సంతోష్, సత్తిరెడ్డి, అశోక్ రెడ్డి, ముస్లిమ్ సోదరి సోదరమణులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-కొండపాక



కుల మతాలకు అతీతంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగుతుందని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ అన్నారు గురువారం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కుకునూరుపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 175 ముస్లిం కుటుంబాలకు ఎన్ఆర్ఇజీఏస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుల సద్గుణ రవీందర్‌లతో కలిసి బట్టలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అన్ని మతాలను గౌరవిస్తూ హిందూ ముస్లిం క్రిస్టియన్ పండుగలకు పేదలకు రాష్ట్ర ప్రభుత్వం బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆశాజ్యోతి పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ దుర్గయ్య టిఆర్ఎస్ ఉమ్మడి మండల అధ్యక్షులు నూనె కుమార్ ఎంపీటీసీ భూములు గౌడ్ సర్పంచ్లు మహిపాల్ పిడిశెట్టి శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు కందూరి ఐలయ్య, ఆర్ఐ సత్యనారాయణ, మామిడి కృష్ణ కనకయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేస్తుంది

ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు
హుస్నాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ శ్రీనివాస్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 119 నియోజకవర్గంలో పోటీ చేస్తుందని తెలుగుదేశం పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బత్తుల శ్రీనివాస్ అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ టీడీపీ కార్యకర్తల బలంతోనే హుస్నాబాద్ నియోజకవర్గంలో టీడీపీ పార్టీ నుండి పోటీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి తిరుపతి, పట్టణ అధ్యక్షులు వరియోగుల శ్రీనివాస్, మండల సెక్రటరీ బత్తుల శంకర్, హుస్నాబాద్ టౌన్ సెక్రటరీ బైరి శ్రీనివాస్, మెనార్టి సెల్ హాసన్,సైదపూర్ మండల అధ్యక్షులు కంది రమణ రెడ్డి, అక్కనపేట మండల నాయకులు కొమ్ముల సుభాష్, బీమదేవరపల్లి మండల నాయకులు ఎదులపురం శంకర్, చిగురుమామిడి మండల నాయకులు మహమ్మద్ షారుఖ్, కొహెడ మండల నాయకులు చింతకింది సింగరయ్య, హుస్నాబాద్ నాయకులు ఆకుల వెంకటేష్, బొల్లి హనుమంతు, వరుకొలు రవి, తల్లపెల్లి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

నవ తెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని శ్రీ చైతన్య మెయిన్ బ్రాంచ్‌లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎజాజ్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డిన్ కర్ణాకర్ రెడ్డి, ఇంచార్జ్ రాజన్న , బాబు, లక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూ(హెచ్143) నిరంతర కృషి

నవతెలంగాణ-నిజాంపేట



జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజె (హెచ్143) నిరంతరం కృషి చేస్తుందని జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, టీయూడబ్ల్యూజె (హెచ్143) సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి తెలిపారు. గురువారం నిజాంపేట మండల కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జర్నలి స్టులు టీయూడబ్ల్యూజె (హెచ్143) సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లా డుతూ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ నేతృ త్వంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోం దన్నారు. కార్పస్ ఫండ్ కింద ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించిందన్నారు. వాటి ద్వారా వచ్చే వడ్డీతో చనిపోయి న జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకుంటున్నామన్నారు. జిల్లాలో విడతల వారిగా జర్నలిస్టులకు డబుల్ బెడ్రూం ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కరోనా సమయంలో అనారోగ్యానికి గురైన జర్నలిస్టులను అదుకున్నామన్నారు. నిజాంపేటలో త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజె (హెచ్143) అనుబం ధంగా నూతన ప్రెస్‌క్లబ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే నాయకులు బల్ల యాదగిరి తదితరులు ఉన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సంజీవ్ ఏకగ్రీవ ఎన్నిక

నిజాంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా దుబాషి సంజీవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా జీడీ చంద్ర కాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పెద్దబోయిన స్వామి, కోశాధికారిగా పప్పుల భరత్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బండారి సిద్ధరాములు, వెంకట్ రెడ్డి, ప్రదీప్ రెడ్డిలు ఉన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఎంపీపీ కొత్తపుష్పాలత కిషన్ రెడ్డి, ఎంపీటీసీ పొలబోయిన లక్ష్మీ నారా గౌడ్, సర్పంచ్ రెడ్డి దేవిరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక మండలంలోని రఘోత్తంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు క్యాంపు శిబిరాన్ని ఎంపీటీసీ, సర్పంచ్, ఉపసర్పంచ్ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వల చేసి సర్పంచ్ దేవిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీలు మొదట కంటి పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం పలువురికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు వరంలాంటిదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపేట వేస్తుందన్నారు. అందులో భాగంగానే సంపూర్ణ అంధత్వ నిర్మూలనకు కంటి వెలుగును తీసుకువచ్చిందన్నారు. గ్రామంలోని 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవిత పర్శారాములు, వార్డ్ మెంబర్లు, ఎంపీవో నరేందర్ రెడ్డి, సెక్రటరీ బాలు, మెడికల్ ఆఫీసర్ హిమబింధు, క్యాంపు కో ఆర్డినేటర్ చెరుకు భాస్కర్, కంటివేలుగు పోగ్రామ్ ఆఫీసర్ లోకేష్ కుమార్,ఏ ఎన్ఎం,ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు ఉన్నారు.



కొమురవెల్లి నరసింహులుకు జాతీయ సాహిత్య సంబరాల ఆహ్వానం



నవ తెలంగాణ-కొండపాక

హైదరాబాదులో తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఎస్‌వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 30వ తేదీన నిర్వర్తిస్తున్న జాతీయ సాహిత్య సంబరాలకు కొమురవెల్లి నరసింహులు ఆహ్వానం అందుకున్నారు. 116 మంది కవులతో వేదికపై కవితలు చదవడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. నేను రాసిన వచన కవిత అంశం మన మాతృభాష తెలుగు పుస్తకం సంకలనం కావడం కోసం నా కవిత అందులో 72 సీరియల్ నంబర్‌గా ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా భాషాభివృద్ధికి తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటడం కోసం ఇప్పటి వరకు 3000 పైగా రచన కవితలు, కథ నవల వివిధ సాహిత్య సేవ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో అవార్డు పొందిన శుభ సందర్భంగా ఈ వేదిక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికెట్ కూడా అందజేయడంపై, ఈ జాతీయ సంబరాలు విజయవంతం కావాలని నిర్వర్తిస్తున్న అధికార బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

క్షతగాత్రుల కుటుంబాలను పరామర్శించిన కత్తి కార్తిక గౌడ్



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని మామ షాపూర్, లింగాయపల్లి తండాలో, గుగ్లోత్ లక్ష్మణ్ , అతని భార్య సుగుణ, అదే గ్రామానికి చెందిన బాబు ఆయన భార్య సునీతలు కూలి పనులకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తపడి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ క్షతగాత్రుల వద్దకు గురువారం వెళ్లి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవనోపాధి కోసం వెళ్లి వస్తుండగా ప్రమాదం సంభవించి తీవ్రమైన గాయాలు కావడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ మాజీ సెక్రటరీ కర్నాల శ్రీనివాసరావు, అబ్బ గౌని రాజ గౌడ్, మహమ్మద్ షాపూర్ గ్రామ అధ్యక్షుడు, సుధాకర్ రెడ్డి, బానోతు శ్రీనివాస్, లింగాయపల్లి తాండ అధ్యక్షుడు, కొత్త దేవిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుబ్బాక, మిద్దె భూపాల్ గౌడ్, వినోద్ ,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, చరణ్, రవీందర్, ఐరెని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నంగునూరులో చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరు గురువారం బస్టాండ్ ఆవరణలో కోల జయరాములు గౌడ్ జ్ఞాపకార్థం కుమారుడు నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, నల్ల పోచమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ కోల మహేందర్ గౌడ్, సొసైటీ ఛైర్మన్ కోల రమేష్ గౌడ్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

నవతెలంగాణ-కోహెడ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సొంత ప్రయోజనాల కోసం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. పల్లె పల్లెకు సీపీఐ అనే నినాదంతో ప్రజా చైతన్య యాత్ర 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మంద పవన్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠరెడ్డిలు కోహెడ మండలానికి చేరుకోగా మండల నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ హటావో దేశ్ కి బచావో అంటూ కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తుందంటూ మతం పేరుతో పబ్బం కడుపుకుంటూ రాజకీయాలు చేస్తుందని ఎద్దేవ చేశారు. ధరలు పెంచి మధ్యతరగతి కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తుందన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్తులను అమ్ముకోవడం సిగ్గుచేటని, ప్రైవేటీకరణ చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు వేల్పుల బాలమల్లు అధ్యక్షత వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు గడిపె మల్లేష్, కనుకుంట్ల శంకర్, పోతిరెడ్డి వెంకట్రెడ్డి , జిల్లా దళిత హక్కుల పోరాట సమితి కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, మండల కార్యదర్శి ముంజ గోపి,



మండల సహాయ కార్యదర్శి భోనగిరి శంకర్, నన్వాల ప్రతాపరెడ్డి, వివిధ గ్రామాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గురుకులాల్లో 15 రోజుల పాటు సమ్మర్ క్యాంప్

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థుల కోసం 15 రోజుల పాటు ఈ నెల 22 నుంచి మే 6 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమ్మర్ క్యాంప్ నిర్వహణకు సంబంధించిన పోస్టర్‌ను ఎస్పీ రమణ కుమార్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఏప్రిల్ 22 నుంచి మే 6 వరకు 15 రోజులపాటు సమ్మర్ క్యాంప్ (స్పార్క్ లెస్) నిర్వహిస్తున్నామన్నారు. ఇస్నాపూర్లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, హత్నూరలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. సమ్మర్ క్యాంపులో మంచి వాతావరణంలో పిల్లలకు అవసరమైన అదనపు నైపుణ్యాలను అందించే దిశగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమ్మర్ క్యాంపులో పిల్లలకు నాట్యం,



మ్యూజిక్, స్పానిష్, రోబోటిక్స్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీసీఎంఎస్ ఛైర్మన్ శివకుమార్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, టి ఎస్ ఆర్ టి సి ఆర్ఎం సుదర్శన్, ఆర్ సి ఓ భీమయ్య, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సూపరిండెంట్ ఆంజనేయులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ-సిద్దిపేట : కంటి వెలుగు పథకం పేదలకు వరమని, ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ అన్నారు. 19వ వార్డులోని అరుంధతి కళ్యాణ మండపంలో ప్రారంభమైన కంటి వెలుగు పథకాన్ని కౌన్సిలర్ గ్యాదరి రవీందర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం వార్డులో తిరుగుతూ వార్డు సమస్యలను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు పేద ప్రజల ఆరోగ్యం కోసం ఎప్పుడు పరితపిస్తూ ఉంటారని, కంటి వెలుగు పథకం ద్వారా పేద ప్రజలందరికీ ఉచితంగా కండ్ల అద్దాలు, మందులతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్ కూడా చేయిస్తున్నారన్నారు. ఆరోగ్య సిద్దిపేట కోసం మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని, మనం కూడా ఆయనకు అండగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నవ తెలంగాణ-దౌల్తాబాద్

రాష్ట్ర ఆరోగ్య వైద్య కుటుంబ సంక్షేమ శాఖ చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్ కోరారు. మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్‌తో పాటు ఎంపీడీవో రాజేష్ కుమార్, ఎంపీవో గాఫూర్, ఏపీఓ రాజు వైద్య సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేట్ దావాఖానాలలో కంటి చికిత్సకు వందల రూపాయలు వసూలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజు, పంచాయతీ కార్యదర్శులు హంసకేథన్ బిక్షపతి అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది కనకా రెడ్డి ప్రేమ్ కుమార్ రెడ్డి నరసింహారెడ్డి శ్రీశైలం ప్రవీణ్ గ్రామ ప్రజలు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఐకెపి వివోఏలు, పాల్గొన్నారు.

చేగుంట ఇఫ్తార్ విందులో పాల్గొన్న మెదక్ ఎంపీ

నవతెలంగాణ-చేగుంట : రంజాన్ మాసం సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ గురువారం ఇఫ్తార్ విందులో ముస్లింలకు ఉపవాస దీక్షలను విరమింపజేశారు. చేగుంట మండల కేంద్రం శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అంటేనే భిన్న మతాలు, కులాలు, వర్గాల కలయిక అని, భిన్నత్వంలో ఏకత్వం సాధించడం మన దేశ గొప్పదనమన్నారు. ఈ నెలలో ముస్లింలు



భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షల్లో పాల్గొంటారని, పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంగళరావు, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ముస్లిం సోదరులు సాబేర్, నదీం, షకీల్, నాయకులు ఎర్ర యాదగిరి, పాల్గొన్నారు.

సిద్ధప్ప వరకవి సామాజిక శాస్త్రవేత్త

నవతెలంగాణ-కోహెడ

సిద్ధప్ప వరకవి తాత్విక,ఆధ్యాత్మిక, ప్రజాకవితో పాటు సామాజిక శాస్త్రవేత్త అని తెలంగాణ వివేక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.వాసరవేణి పరశురాం అన్నారు. గురువారం మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలోని సిద్ధప్ప వరకవి ఆశ్రమాన్ని వాసరవేణి పరశురాం సందర్శించారు. సిద్ధప్ప వరకవి 18 సంవత్సరాల బాల్యం నుంచే సాహిత్యం రచించారని, 30 పైగా పుస్తకాలు రచించిన మేధావన్నారు. ధైర్యం వీడరాదనీ, ఉన్నంతలో దానధర్మాలు చేయాలని, గురువును స్మరించాలనీ, పేదరికంతో బాధపడవద్దనీ, శాంతం కలిగి ఉండాలని బోధించిన ఘనులన్నారు. సిద్ధప్ప సాహిత్యం పండిత, పామరులను రంజింపజేసిందనీ వేమన, శేషప్ప, బ్రహ్మంగారు లాంటి వారికి తీసిపోడనీ సమాజాన్ని చైతన్యం చేయడానికి తన కలాన్ని ఆయుధంగా ఉపయోగించారన్నారు. వరకవి సాహిత్యంపై ఇంకా విస్తృతంగా పరిశోధన జరుగాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం వరకవి ఆశ్రమ నిర్మాణంకు రూ.5 లక్షలు కేటాయించడంలో కృషి చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్ కుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధప్ప కుమారుడు అనంతవరం మాణిక్యలింగం, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారుల మృతి



నవతెలంగాణ -సదాశివపేట

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన సదాశివపేట మండలం నందికంది గ్రామంలో జాతీయ రహదారిపై గురువారం రాత్రి చోటు చేసుకుంది. నందికొంది గ్రామంలో నేషనల్ హైవేపై షకీల్(6), రియాజ్(14) బైక్ మీద వెళ్తుండగా ట్యాంకర్ ఢీకొని ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం గురించి ఆరా తీశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నారు.

గజ్వేల్‌కి మహారాష్ట్ర రైతు బృందం కితాబ్



నవ తెలంగాణ- గజ్వేల్

మహారాష్ట్రలో పంటలకు నీరు లేక ఏడారిగా మారడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. తెలంగాణలో ప్రాజెక్టల నిర్మాణంతో పంటలు పచ్చని మాగాణిగా మారిందని మహారాష్ట్ర అమరావతికి చెందిన రైతుల బృందం కితాబిచ్చింది. గజ్వేల్ నియోజకవర్గంలో మహారాష్ట్రకు చెందిన రైతుల బృందం గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. పర్యటనకు వచ్చిన బృందానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వారు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్ర లో పంటలకు నీరు లేక పొలాలు బీటలు గా మారి ఏం తోచక రోజుకు 8 నుండి 9 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అందులో అమరావతి, విదర్భ చెందిన రైతులు ఎక్కువ గా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు.మా రాష్ట్రం లో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కేవలం కుల మతాల ను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారే కానీ రైతుల ఆత్మహత్య పై ఎవరు పట్టించుకోవడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలకు మేరకు తెలంగాణ రాష్ట్రం లో పర్యటంచి చూస్తే ప్రాజెక్ట్ ల నిర్మాణం తో పంటలు పండి పచ్చని మగానిగ ఏర్పడిందని అన్నారు.మావద్ద నీరు లేక సంవత్సరానికి ఒక పంట వస్తే తెలంగాణ లో ప్రాజెక్ట్ ల నిర్మాణం మూడు పంటలు పండటం అద్భుతం అని అన్నారు. కొండపొచమ్మ సాగర్ దేశం లో ఎక్కడ లేని విధంగా సిఎం కేసీఆర్ నిర్మాణం చేపట్టారని అన్నారు.ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల కరెంట్ ఇవ్వడం రైతులకు వరమని, మవద్ద రాత్రి పూట మాత్రమే కరెంట్ ఇస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటుందని, మా మహారాష్ట్ర లో పత్తి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇంట్లో పెట్టుకోవడం బాధాకరమని అన్నారు.

ఘనంగా డీసీసీబీ డైరెక్టర్ జన్మదిన వేడుకలు



నవ తెలంగాణ మిరు దొడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య జన్మదినం సందర్భంగా హైదరాబాద్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బక్కి వెంకటయ్యకు శాలువా కప్పి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లో బక్కి వెంకటయ్య ప్రజల పక్షాన ఎంతగానో సేవ దృక్పథం కల్ల వ్యక్తి ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఆయన వెంట భూంపల్లి గ్రామస్తులు ఐటెం శ్రీనివాస్ ఉపసర్పంచ్ ప్రభాకర్ తో పాటు దుబ్బరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కుప్పను ఢీకొని వ్యక్తి మృతి







శవంతో రైతు ఇంటి వద్ద నిరసన

నవ తెలంగాణ కొండపాక

వరి ధాన్యం కుప్పను ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి మండల కేంద్రమైన కొండ పాకలో చోటుచేసుకుంది. కుక్కునూరు పల్లి ఎస్ఐ పుష్పరాజ్ తెలిపిన వివరాల ప్రకారం... ఆ గ్రామానికి చెందిన దొంతర బోయిన యాదయ్య తన ద్విచక్ర వాహనంపై కొండపాక గ్రామం నుండి బుధవారం రాత్రి సుమారు 7.30 గంటల ప్రాంతంలో దుద్దెడ వైపు వెళ్తుండగా గ్రామంలోని రైస్ మిల్లు సమీపంలో పోసిన ధాన్యం కుప్పం ఢీకొని తీవ్ర గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుని చికిత్స నిమిత్తం సిద్ధిపేట ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాదయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం స్వగ్రామమైన కొండపాకకు తరలించారు. వరి ధాన్యం కుప్పవల్లనే ఆయన మృతి చెందాడని కుటుంబ సభ్యులు బంధువులు ఆగ్రహంతో శవాన్ని గ్రామంలోని రోడ్డుపై ధాన్యం ఆరబోసిన రైతు ఇంటి వద్దకు తీసుకువచ్చి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కుకునూరుపల్లి ఎస్సై పుష్పరాజ్ సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

కులబ్‌గూర్‌లో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలి





నవతెలంగాణ-సంగారెడ్డి

కులబ్‌గూరులోని సర్వే నెం.229లో సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని ఆర్డీవో నగేష్ అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ గ్రామంలో గల సర్వే నెం.229 ఎస్.ఎస్.ఎమ్ గోల్డెన్ టౌన్ షిప్ యజమానులు చెరువుకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని జిల్లా పరిషత్ సమావేశంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ ముస్తఫా ఇటీవల మంత్రి హరీశ్‌రావుకు ఫిర్యాదు చేశారు. మంత్రి ఆదేశాల మేరకు సర్వే చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆర్డీవోను ఆదేశారు. గురువారం ఆర్డీవో ఎం.నాగేష్ కులబ్‌గూర్ వెళ్లి భూమిని పరిశీలించారు. ల్యాండ్ సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సర్వే పూర్తయిన తరువాత కలెక్టర్‌కు నివేదికను అందజేస్తామని ఆర్డీఓ నాగేష్ తెలిపారు.

అడిగిన డబ్బులు ఇవ్వనందుకే కక్షగట్టారు

అడిగిన డబ్బు ఇవ్వలేదని జడ్పీ కోఆప్షన్ నెంబర్ మొహమ్మద్ ముస్తఫా, అమీరుద్దీన్ వేధిస్తున్నారని ఎస్ఎస్ఎం గోల్డెన్ టౌన్షిప్ ఎండిలు కూనవేణు, లక్ష్మణ్ గౌడ్, శివ కుమార్‌గౌడ్ ఆరోపించారు. గత రెండేళ్ల నుంచి తమ వెంచర్‌పై అనేకసార్లు అధికారులకు వివిధ కారణాలతో ఫిర్యాదులు చేసి తీవ్రంగా నష్టపోయే విధంగా చేస్తున్నారని అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన కులబ్‌గూర్ సర్పంచ్, ఉపసర్పంచ్, కో ఆప్షన్ నెంబర్ కక్షగట్టి తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వారు అడిగిన డబ్బులు ఇవ్వకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. హెచ్ఎండిఏ నిబంధనల ప్రకారం వెంచర్ను నిర్మిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే నాలుగైదు సార్లు సర్వే చేశారని, కావాలని తమను వేధిస్తున్నారని ఆరోపించారు. కోటి రూపాయలు డబ్బు ఇవ్వలేదని తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తమవద్ద అన్ని రకాల పత్రాలు ఉన్నాయని, ఇప్పటికైనా అధికారులు దీనికి ముగింపు పలకాలని కోరారు. సంగారెడ్డి తహసీల్దార్ విజయ్‌కుమార్, ఇరిగేషన్ అధికారి మధుసూదన్‌రెడ్డి, సంగారెడ్డి ఆర్ఐ ప్రవీణ్ రెడ్డి, సర్వేయర్ కోటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

అట్టడుగు వర్గాలకు ఎస్‌బీఐ సేవలు

ఎస్బీఐ జనరల్ మేనేజర్ మంజూశర్మ



నవతెలంగాణ-గజ్వేల్

ఉన్నంత వర్గాలకే పరిమితం కాకుండా ఎస్బిఐ సేవలు అట్టడుగు వర్గాలకు చేరాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం తీసుకున్నట్లు ఎస్బిఐ హైదరాబాద్ బ్రాంచ్ జనరల్ మేజర్ మంజు శర్మ అన్నారు. గురువారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఎర్రవల్లి గ్రామం పరిధిలోని అంగన్వాడీ సెంటర్‌ను దత్తత తీసుకొని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నంత వర్గాలకే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతంలో తమ సేవలు విస్తృతం చేయాలని ఉద్దేశంతో ఎస్బిఐ కొన్ని సంస్థలను ఎంపిక చేస్తుందని ఇందులో భాగంగానే గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఎర్రవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంగన్వాడి సెంటర్ ను తీసుకొని వారి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ఆమె చెప్పారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కోసం సర్వస్వం కోల్పోయిన ఆ ప్రజలను ఆదుకునేందుకు వారి పిల్లల ముఖాల్లో చిరునవ్వుతోనే ఎస్బీఐకి సంతోషమన్నారు.ఎస్బీఐ నిత్యం ప్రజా సేవలు క్షేత్ర స్థాయికి తీసుకుపోతున్నామని ఆమె చెప్పారు. సమాజం కోసం భూములిచ్చిన మల్లన్నసాగర్ భూనిర్వాసితులకు ఎస్బీఐ తమ వంతుగా సహకారాన్ని అందించాలని లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం అన్నారు. సంకల్పంతోనే సీఎస్ఆర్ కింద అంగన్వాడీ అభివృద్ధి చేపట్టామని జీఎం తెలిపారు. వారితో రీజియన్ హెడ్ పి. సత్యానీరజా, గజ్వేల్ బ్రాంచ్ మేనేజర్ సుజాత, అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీ లక్ష్మి, గ్రామ సర్పంచ్ బాలమణి ఉన్నారు.

మైనార్టీలకు ప్రభుత్వం వెన్నుదన్ను

మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ముస్లింలకు సీఎం కేసీఆర్ వెన్నుదన్ను అందిస్తున్నారని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ కార్యక్రమం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ముస్లిం సోదరులకు అన్ని సంక్షేమ పథకాల్లో తెలంగాణ ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. మంత్రి హరీష్ రావు ప్రత్యేక దృష్టితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి జరుగుతుందన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్ని కోట్ల నిధులైన ఖర్చు పెడుతున్నారని ఆయన గుర్తు చేశారు. మైనార్టీల సంక్షోమంటే ముఖ్యమంత్రి కేసీఆర్కు ఎనలేని ప్రేమని ఆయన చెప్పారు. రంజాన్ పండుగ సందర్భంగా బియ్యము బట్టలు పంపించేస్తున్నారన్నారు. అదేవిధంగా షాదు ముబారక్, కెసిఆర్ కిట్టు, రైతు బంధు రైతు బీమా రుణమాఫీ, ఆసరా పింఛన్ తదితర పథకాల్లో ముస్లింలకు పెద్దపీట వేశారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, గజ్వేల్ మండల జడ్పీటిసి పంగ మల్లేశం, మైనార్టీ నాయకులు జాఫర్ ఖాన్, మతిన్, ఉమర్ పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన ఎర్రారం 3వ వార్డు సభ్యులు, యువత

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



నవతెలంగాణ జోగిపేట

అందోల్ మండల పరిధిలోని ఏర్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మూడో వర్డ్ మెంబర్ శంకర్ తో పాటు యువ నాయకులు , అప్పారావు, టిల్లు , లక్ష్మి , తదితరులు గ్రామ సర్పంచ్ భూమన్న గారి ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో సొంత గూటికి చేరుకున్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వారికి బీఆర్ఎస్ కండువా కప్పి అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈనెల 19న బీఆర్ఎస్ లో వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం పాఠకులకు విదితమే. ఒక్కరోజు వ్యవధిలోనేవారు మళ్లీ సొంత గూటికి చేరుకున్నారు. పార్టీ బలోపేతానికి, రానున్న ఎన్నికల్లో గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షులు పట్లోళ్ల మహేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వార్డు మెంబర్ యాదయ్య, నాయకులు నాగభూషణం గౌడ్, సుదర్శన్ గౌడ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.